




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక    PEN POWER TELUGU DAILY    ప్రశ్నించడం మన హక్కు



సంపుటి : 11    సంచిక : 225    పేజీలు : 8+8    ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : పి. గౌతమి    ఆదివారం 20 ఏప్రిల్ 2025

Published form Medchal Malkajgiri, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda


# మూసీ ప్రక్షాళనకు కొంతమంది అడ్డుపడుతున్నారు

## జపాన్‌లో తెలుగువారితో రేవంత్ రెడ్డి

- తెలంగాణ ఫార్మా, ఐటీ రంగంలో సాధించాల్సిన ప్రగతిని సాధించిందన్న ముఖ్యమంత్రి
- ప్రపంచంతో పోటీ పడేలా తెలంగాణను అభివృద్ధి చేసుకుందామని పిలుపు
- ఢిల్లీని చూసి నేర్చుకోవాల్సి ఉందన్న రేవంత్ రెడ్డి




**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్‌లో మూసీ నది ప్రక్షాళనకు కొందరు అడ్డుపడుతున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. జపాన్ పర్యటనలో ఉన్న ఆయన తెలుగు సమాఖ్య కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణ ఐటీ, ఫార్మా రంగంలో సాధించాల్సిన ప్రగతిని సాధించిందని అన్నారు. ప్రపంచంతో పోటీ పడేలా తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. టోక్యోలోని సుమేధా నదిలో పడవలో ప్రయాణించామని, రివర్ ఫ్రంట్‌ను పరిశీలించామని ముఖ్యమంత్రి వెల్లడించారు. మూసీ నది ప్రక్షాళనకు కొందరు అడ్డుపడుతున్నారని, కానీ మనం ఢిల్లీని చూసి గుణపాఠం నేర్చుకోవాల్సి ఉందని అన్నారు. మీ తోడ్పాటుతో ప్రపంచంతోనే పోటీ పడవచ్చని జపాన్‌లోని తెలుగువారిని ఉద్దేశించి అన్నారు. సొంత ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడంలో ఉన్న ఆనందం మీకు తెలుసని అన్నారు. తెలంగాణలో డ్రైపోర్ట్ ఏర్పాటు చేయబోతున్నట్లు వెల్లడించారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్లు తెలంగాణ పురోగతికి కీలకమని అన్నారు. తెలంగాణకు పెట్టుబడులు వచ్చి, పరిశ్రమలు పెరిగి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంచాలనేది తమ ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో అందరి సహకారం అవసరమని అన్నారు.

## అందరిపై చర్యలు ఉంటాయా..?

### కంచె గచ్చిబౌలి ఇష్యూపై స్మితా సబర్వాల్ మరో ట్వీట్





- పోలీసుల నోటీసులపై స్పందించిన స్మితా సబర్వాల్
- ఎంపిక చేసిన వారినే టార్గెట్ చేస్తున్నారా అని ప్రశ్న
- కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ఏఐ చిత్రాన్ని రీట్వీట్ చేసిన ఐఏఎస్
- హాయ్ హైదరాబాద్ పోస్టును 2 వేల మంది రీట్వీట్ చేశారని వెల్లడి

**హైదరాబాద్ పెన్ పవర్:** కంచ గచ్చిబౌలి భూముల్లో జంతువులు ఉన్నాయంటూ ఇటీవల ఏఐ ఫొటోతో ప్రచారం జరిగిన విషయం తెలిసిందే. 'హాయ్ హైదారాబాద్' అనే ట్విట్టర్ యూజర్ ఓ ఏఐ ఫొటోను ట్వీట్ చేయగా.. ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ రీట్వీట్ చేశారు. ఈ వ్యవహారంపై గచ్చిబౌలి

వివరాలు 2లో..

## ఆఫ్ఘనిస్థాన్ లో భూకంపం... భారత్, పాక్ లోనూ ప్రకంపనలు



- ఆఫ్ఘనిస్థాన్‌లో 5.8 తీవ్రతతో భూకంపం నమోదు
- ఉత్తర భారత్‌లోని ఢిల్లీ, జమ్మూకశ్మీర్‌లో ప్రకంపనలు
- పాకిస్థాన్‌లో పలు ప్రాంతాల్లో కంపించిన భూమి

**హైదరాబాద్ పెన్ పవర్:** మధ్యాహ్నం ఆఫ్ఘనిస్థాన్‌లో సంభవించిన భూకంపం ప్రభావం ఉత్తర భారతదేశంపైనా పడింది. ఢిల్లీ-ఎన్‌సీఆర్, జమ్మూకశ్మీర్ సహా పలు ప్రాంతాల్లో భూమి కంపించడంతో ప్రజలు స్వల్ప భయాందోళనలకు గురయ్యారు. అయితే, భారత్‌లో ఎక్కడా ఆస్తి లేదా ప్రాణ

వివరాలు 2లో..

## వనస్థలిపురంలో హైడ్రా.. అక్రమంగా నిర్మిస్తున్న ఇళ్ల కూల్చివేత



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ లోని వన స్థలి పురంలో నిర్మిస్తున్న అక్రమ కట్టడాలను హైడ్రా కూల్చివేసింది. శనివారం ఉదయం వనస్థలిపురం చేరుకున్న హైడ్రా బుల్డోజర్లు.. ఇంజాపూర్‌లో జేసీబీల సహాయంతో అక్రమంగా నిర్మిస్తున్న ఇండ్లను అధికారులు కూల్చివేశారు. ప్రధాన రోడ్లను ఆక్రమించి

వివరాలు 2లో..

## హైదరాబాద్‌లోని నిమ్స్ అత్యవసర విభాగంలో మంటలు

- ఐదో అంతస్తులో మంటలు కిటికీల నుంటి దట్టమైన పొగలు
- కిటికీ నుంచి దట్టమైన పొగలు రావడంతో బయటకు పరుగు
- మంటలను అదుపు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది




**హైదరాబాద్ పెన్ పవర్::** హైదరాబాద్, నిమ్స్ ఆసుపత్రి అత్యవసర విభాగంలో అగ్ని ప్రమాదం జరిగింది. అత్యవసర విభాగంలోని ఐదో అంతస్తులో మంటలు వచ్చాయి. కిటికీల నుంచి దట్టమైన పొగలు బయటకు రావడంతో ఆసుపత్రిలో ఉన్న వారు అందరూ బయటకు పరుగు తీశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలికి చేరుకొని మంటలను అదుపు చేస్తున్నారు. ఈ ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## కాంగ్రెస్ పార్టీ అణుబాంబులాంటిది




- కాంగ్రెస్ దృష్టి బీఆర్ఎస్ పై పడిందన్న మల్లారెడ్డి
- ఆ పార్టీని మటాష్ చేయాల్సిందేనని వ్యాఖ్య
- జపాన్ సైనికుల మాదిరి మనం పోరాడాలని పిలుపు

**హైదరాబాద్ పెన్ పవర్:** బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి మల్లారెడ్డి మరోసారి వార్తల్లో నిలిచారు. కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ అణుబాంబులాంటిదని... దాని దృష్టి బీఆర్ఎస్ పై పడిందని అన్నారు. అలాంటి కాంగ్రెస్ పార్టీని మటాష్

వివరాలు 2లో..

## ఏపీ టీడీపీ ఎమ్మెల్యేకు హైదరాబాద్ హైడ్రా షాక్

### కొండాపూర్ లోని ఫామ్ హౌస్ కూల్చివేత




**హైదరాబాద్ పెన్ పవర్:** హైడ్రా దూకుడు పెంచింది.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతోంది హైడ్రా.. ఆక్రమణలకు పాల్పడింది ఎవరన్నది చూడకుండా కూల్చివేతలే టార్గెట్ గా వెళ్తున్న హైడ్రా ఇప్పుడు ఏపీ టీడీపీ ఎమ్మెల్యేకు భారీ షాక్ ఇచ్చింది. ఏపీలోని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కు చెందిన ఫామ్ హౌస్ ను కూల్చేశారు హైడ్రా అధికారులు. శనివారం

వివరాలు 2లో..

## నిద్ర మొహం బైడెన్... అమెరికా చరిత్రలోనే అత్యంత చెత్త ప్రెసిడెంట్

- మాజీ అధ్యక్షుడు బైడెన్‌పై ట్రంప్ తీవ్ర విమర్శలు
- లక్షల మంది నేరస్థులు దేశంలోకి వచ్చారని ఆరోపణ
- వారిలో హంతకులు, డ్రగ్ డీలర్లు, ఖైదీలున్నారని ట్రంప్ వ్యాఖ్య
- నేరస్థులను బయటకు పంపడమే తన పని అని స్పష్టం
- MAGA నినాదాన్ని పునరుద్ఘాటించిన ట్రంప్




**హైదరాబాద్ పెన్ పవర్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్... మాజీ అధ్యక్షుడు జో బైడెన్‌పై, ఆయన అనుసరించిన వలస విధానాలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. నిద్ర మొహం బైడెన్ అసమర్థ పాలన, లోపభూయిష్టమైన సరిహద్దు విధానాల

వివరాలు 2లో..

## హైదరాబాద్ ఎమ్మెల్సీ ఓటింగ్ ను బాయ్ కాట్ చేసిన బీఆర్ఎస్

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎవరికీ ఓటు వేయొద్దు.. ఆ రోజు ఎన్నికల్లో పాల్గొనవద్దని ఆదేశాలు జారీ చేశారు. ఏప్రిల్ 19న గ్రేటర్ బీఆర్ఎస్ నేతలతో సమావేశమైన కేటీఆర్..

వివరాలు 2లో..



## మంత్రి పొంగులేటికి తప్పిన ప్రమాదం!



**హైదరాబాద్ పెన్ పవర్:** మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ప్రమాదం తప్పింది. శనివారం నాడు భూ భారతి చట్టం-2025 అవగాహన సదస్సు కోసం నాగర్‌కర్నూల్ జిల్లాకు మంత్రి పొంగులేటి, ఎంపీ మల్లు రవి, సంపత్‌కుమార్ హెలికాప్టర్‌లో వెళ్లారు. కలెక్టరేట్ ప్రాంగణంలో హెలికాప్టర్ ల్యాండింగ్ చేస్తున్న క్రమంలో సిగ్నల్ కోసం బుల్లెట్ ఫైర్ చేయడంతో కింద ఉన్న గడ్డిపై పడి అగ్నిప్రమాదం సంభవించింది. పోలీసులు, ఫైర్ సిబ్బంది వెంటనే అప్రమత్తమై మంటలను ఆర్పివేశారు. దీంతో మంత్రి పొంగులేటితో పాటు కాంగ్రెస్ నేతలకు ప్రమాదం తప్పింది. దాంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

## కవితను కాపాడేందుకు కేటీఆర్ బీజేపీకి కట్టు బానిసలా పనిచేస్తున్నారు

- బీజేపీని గెలిపించేందుకు కేటీఆర్ తాపత్రయపడుతున్నారని విమర్శ
- కవిత కోసం కేటీఆర్ బీజేపీకి ఊడిగం చేస్తున్నారని వ్యాఖ్య
- బీఆర్ఎస్ హయాంలో పాలకులు సొంత ప్రయోజనాలకే పెద్ద పీట వేశారని వ్యాఖ్య



**హైదరాబాద్ పెన్ పవర్:** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను ఢిల్లీ మద్యం కుంభకోణం నుంచి రక్షించడానికి బీజేపీకి బీఆర్ఎస్ ఊడిగం చేస్తోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీని గెలిపించేందుకు కేటీఆర్ తాపత్రయపడుతున్నారని విమర్శించారు. కవిత కోసం కేటీఆర్ బీజేపీకి కట్టుబానిసలా పనిచేస్తున్నారని అన్నారు. సంఖ్యాబలం లేని బీజేపీ... బీఆర్ఎస్ అండ చూసుకొని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తోందని అన్నారు. పదేళ్లు దోచుకున్న బీఆర్ఎస్ దొంగల ముఠా, కేసుల నుంచి తప్పించుకోవడానికి

వివరాలు 2లో..

## మజ్లిస్ పార్టీని గెలిపిస్తే వారిని పాతరేస్తాం

- మజ్లిస్‌ను గెలిపించేందుకే బీఆర్ఎస్ ఓటింగ్‌కు దూరంగా ఉంటోందని వ్యాఖ్య
- కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ మధ్య లోపాయికారి ఒప్పందం ఉందని ఆరోపణ
- ఓటింగ్‌లో పాల్గొనకపోవడం అంటే ప్రజాస్వామ్యాన్ని ధిక్కరించినట్లేనని వ్యాఖ్య



**హైదరాబాద్ పెన్ పవర్:** :హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో మజ్లిస్ పార్టీని గెలిపించేందుకే బీఆర్ఎస్ ఓటింగ్‌కు దూరంగా ఉంటోందని బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ ఆరోపించారు. భాగ్యనగరంలో మజ్లిస్ పార్టీని గెలిపిస్తే బీఆర్ఎస్ పార్టీని పాతరేస్తామని

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

### జవాబు జగన్ చెప్పాల్సిందే.. ఇలా అయితే ఎవరుంటారు పార్టీలో?

మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి మాటలను చూస్తుంటే ఒక్కటి మాత్రం అర్థం అవుతుంది. ఈ పరిస్థితిని జగన్ చేజేతులానే తెచ్చుకుంటున్నారు. నమ్మకమైన వారిని కూడా స్వయంగా జగన్ దూరం చేసుకుంటున్నారు. విజయసాయిరెడ్డి చెప్పే విషయాల్లో నిజాయితీ కనిపిస్తుంది. ఎందుకంటే సాయిరెడ్డి జగన్ పై ఎలాంటి దూషణలు చేయడం లేదు. అలాగే మద్యం కుంభకోణం విషయంలో డబ్బులు చేతులు మారాయన్న విషయం కూడా తనకు తెలియదనే సిట్ అధికారులకు చెప్పినట్లు తెలిసింది. అయితే రాజ్ కసిరెడ్డిపైనే ఆయన అక్కసు అంతా వెళ్లగక్కినా, జగన్ మాత్రమే కాదు ఆయన చుట్టూ ఉన్న కోటరీపైనే విజయసాయిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

**కావాలని తప్పుదోవ పట్టిస్తూ...**

జగన్ ను కొందరు కావాలని తప్పుదోవ పట్టించేలా వ్యవహరించారని అంటున్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు నెలల నుంచి తనను జగన్ దూరం పెడుతున్నారని ఆయన చెబుతున్న మాటల్లో వాస్తవముంది. ఎందుకంటే అప్పటి వరకూ ఉత్తరాంధ్ర కో–ఆర్డినేటర్ గా ఉన్న విజయసాయిరెడ్డిని తప్పించి వైవీ సుబ్బారెడ్డికి బాధ్యతలను అప్పగించడంతోనే అందరికీ అర్థమయింది. దీంతో పాటు సాయిరెడ్డితో జగన్ అనుబంధాన్ని కట్ చేయడానికి అనేక మంది గత ఐదేళ్లలో కీలకంగా పనిచేశారన్నది కూడా వాస్తవమే. నిజానికి వైఎస్ రాజశేఖర్ రెడ్డి నుంచి జగన్ వరకూ విజయసాయిరెడ్డి కేవలం ఆడిటర్ గా మాత్రమే కాకుండా సొంత ఇంట్లో సభ్యుడిగా వ్యవహరించారు.

**నమ్మకమైన వారికే...**

జగన్ తో పాటు పదహారు నెలలు జైలుకు కూడా వెళ్లి వచ్చారు. జగన్ అధికారంలో లేనప్పుడు, ఉన్నప్పుడు సాయిరెడ్డి జగన్ మీద ఈగ వాలనిచ్చే వారు కాదు. అలాగే ప్రత్యర్థి పార్టీలపై సోషల్ మీడియాలో ఒక రేంజ్ లో ధ్వజమెత్తేవారు. సాయిరెడ్డి జగన్ ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో కూడా ఎక్కువ సార్లు సీఎం క్యాంప్ కార్యాలయంలో కూడా కనిపించే వారు కాదు. జగన్ తనకు ఢిల్లీలో అప్పగించిన బాధ్యతలను పూర్తి చేయడం వరకు మాత్రమే ఆయన పరిమితమయ్యారు. నాడు బీజేపీతో సంబంధాలు మంచిగా కొనసాగేలా సాయిరెడ్డి ఢిల్లీలో ఉండి పనులు చక్కబెట్టేవారు. ఒకరకంగా జగన్ ఐదేళ్ల పాటు ఢిల్లీ విషయాలను సాయిరెడ్డి మర్చిపోయేటట్లు చేశారు.

**సాధారణ నేతల పరిస్థితి ఏంటి?**

అలాంటి సాయిరెడ్డిని జగన్ దూరం చేసుకోవడం స్వయం కృతాపరాధం కాదా? జగన్ ఇక ఎవరిని నమ్ముతారు? తనంటే ఇష్టపడేవారిని, ప్రేమించే వారిని అధికారంలోకి వచ్చిన తర్వాత చెప్పుడు మాటలు విని దూరం చేసుకుంటే ఇక ఆయనకు ఎవరు మద్దతుగా నిలుస్తారు. కొన్నేళ్ల నుంచి నమ్మిన వ్యక్తినే జగన్ దూరం చేస్తే ఇక సాధారణ నేతల పరిస్థితి ఏంటని ఎవరికైనా ఆలోచన రాకమానదు. అందుకే జగన్ ఆలోచన కరెక్ట్ కాదు. ఇప్పుడు కోటరీ వాళ్లను కూడా దూరం చేయరని గ్యారంటీ ఏముంది? అందుకే జగన్ కు అందరూ దూరమవుతున్నారు. సొంత బంధువైన బాలినేని వంటి వారు మాత్రమే దూరమయితే ఇక మామూలు రాజకీయ నేతల మాటేమిటన్న సందేహం సహజంగా వైసీపీలో కొనసాగే నేతల్లో కలుగుతుంది. దీనికి జవాబు జగన్ చెప్పాల్సిందే.

# అందరిపై చర్యలు ఉంటాయా..?

- మొదటి పేజీ తరువాయి

పోలీసులు ఆమెకు నోటీసులు పంపించి విచారణకు పిలిచారు. తొలుత ఈ నోటీసులకు స్పందించని స్మితా సబర్వాల్.. ఆ తర్వాత ప్రభుత్వానికి వ్యతిరేకంగా మరిన్ని ట్వీట్లు చేశారు. తాజాగా శనివారం ఈ వివాదంపై స్మితా సబర్వాల్ స్పందించారు. గచ్చిబౌలి పోలీసులు పంపిన నోటీసులకు తాను జవాబిచ్చినట్లు తెలిపారు. చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా పోలీసులు అడిగిన ప్రశ్నలకు వివరణ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియా వేదికగా పలు ప్రశ్నలు సంధించారు.'హాయ్ హైదరాబాద్' ట్వీట్ ను తాను రీట్వీట్ చేశానని, తనలాగే మరో 2 వేల మంది కూడా దానిని రీట్వీట్ చేశారని స్మితా సబర్వాల్ గుర్తుచేశారు. తనకు పంపినట్లే మిగతా 2 వేలమందికి కూడా నోటీసులు పంపించారా..? అని నిలదీశారు. వారందరిపైనా ఇలాంటి చర్యలే తీసుకున్నారా అని అడిగారు. చట్టం అందరికీ సమానంగా వర్తిస్తుందా లేక ఈ విషయంలో కొందరిని మాత్రమే ఎంపిక చేసి వారినే టార్గెట్ చేస్తున్నారా అని పోలీసులను నిలదీశారు. కాగా, కంచ గచ్చిబౌలి భూములకు సంబంధించి ఫేక్ ప్రచారంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం సీరియస్ గా చర్యలు చేపట్టింది. మార్ఫ్ డ్ ఫొటోలను పోస్టు చేసిన వారిపై కేసులు నమోదు చేస్తోంది. దీంతో అప్రమత్తమైన సీనియర్ నాయకులు తాము చేసిన పోస్టులను తొలగించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సహా పలువురు తమ ట్వీట్లను తొలగించారు. అయితే, స్మితా సబర్వాల్ మాత్రం వెనక్కి తగ్గకపోగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా మరిన్ని పోస్టులు చేస్తున్నారు. పోలీసుల నోటీసులు అందుకున్నా ఆమె దూకుడు తగ్గించుకోలేదు. సుప్రీంకోర్టు తీర్పులకు సంబంధించిన వార్తా కథనాలను వరుసగా ట్వీట్ చేశారు. వాటిల్లో 100 ఎకరాలను పునరుద్ధరించాలంటూ సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్న ఫొటో ఉంది. మరో పోస్టులో తెలంగాణ పోలీసులు సొంత ఐఏఎస్ అధికారికే నోటీసులిస్తారా.. ఇది దేనికి సంకేతం?' అంటూ ఓ ఇద్దరు మహిళలు పెట్టిన పోస్టును స్మితా సబర్వాల్ రీపోస్ట్ చేశారు.

## హైదరాబాద్ ఎమ్మెల్సీ ఓటింగ్ ను బాయ్ కాట్ చేసిన బీఆర్ఎస్

- మొదటి పేజీ తరువాయి

ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్ లో పాల్గొనకుండా విప్ కూడా జారీ చేస్తామన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు ఎవరూ ఓటుకు వెళ్లొద్దని..ఒక వేళ ఓటు వేస్తే వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు కేటీఆర్. గ్రేటర్ ఎన్నికలో బలం లేనందునే పోటీకి దూరంగా ఉన్నామని చెప్పారు కేటీఆర్.

గ్రేటర్ ఎమ్మెల్సీ ఎన్నికలో బీజేపీ,ఎంఐఎం పోటీచేస్తున్నాయి. కాంగ్రెస్ పోటీకి దూరంగా ఉంటుంది.బీఆర్ఎస్ పోటీ చేయడం లేదు. అయితే బీజేపీకి బీఆర్ఎస్ మద్దతిస్తుందని ప్రచారం జరిగింది. ఈ క్రమంలోనే అసలు ఎవరికీ ఓటు వేయొద్దని..పోలింగ్ లోనే పాల్గొనద్దని కేటీఆర్ సూచించారు.

హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికలో బలం లేకున్నా బీజేపీ పోటీ చేస్తుంది.

దీంతో ఎంఐఎం గెలుపు ఖాయమని చెప్పవచ్చు.

మొత్తం 112 ఓట్లలో ఎంఐఎంకు మెజారిటీ 49 ఓట్లు ఉన్నాయి. బీజేపీకి 22 ఓట్లే ఉన్నాయి. బీఆర్ఎస్ దూరంగా ఉండటంతో ఓట్ల సంఖ్య తగ్గనుంది.దీంతో మజ్లీస్ పార్టీ సొంత ఓట్లతోనే ఎమ్మెల్సీ ఎన్నికలో గెలిచే అవకాశం ఉంది. ఏప్రిల్ 23న పోలింగ్ జరగనుండగా..25న కౌంటింగ్ జరగనుంది.బీజేపీ తరపున గౌతం రావు , ఎంఐఎం తరపున మీర్జా రియాజ్ ఉల్ హసన్ నామినేషన్ దాఖలు చేశారు.

## వనస్థలిపురంలో హైడ్రా.. అక్రమంగా నిర్మిస్తున్న ఇళ్ల కూల్చివేత

- మొదటి పేజీ తరువాయి

ఈ కట్టడాలను నిర్మిస్తున్నట్టు గుర్తించారు. కూల్చివేతల సమయంలో అడ్డుకున్న స్థానికులకు అధికారులు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. గతంలోనూ ఇదే తరహాలో కూల్చివేతలు జరపగా.. ప్రస్తుతం హైడ్రా ఆచితూచి అడుగులు వేస్తోంది. పూర్తిగా నిర్మించిన భవనాలను కాకుండా నిర్మాణ దశలో ఉన్న అక్రమ కట్టడాలను వెంటనే కూల్చివేస్తోంది.

## కాంగ్రెస్ పార్టీ అణుబాంబులాంటిది

- మొదటి పేజీ తరువాయి

చేయాల్సిందేనని చెప్పారు. కేటీఆర్ అధ్యక్షతన ఈరోజు కీలక సమావేశం జరిగింది. అనంతరం మీడియాతో మాట్లాడుతూ మల్లారెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ పాలన దారుణంగా ఉందని, ఆ పార్టీని మటాష్ చేయాల్సిందేనని మల్లారెడ్డి చెప్పారు. అణుబాంబులాంటి కాంగ్రెస్ పై జపాన్ సైనికుల మాదిరి మనం పోరాటం చేయాలని అన్నారు. అప్పుడే గులాబీ పార్టీ అధికారంలోకి వస్తుందని చెప్పారు. పార్టీ కోసం ఇప్పుడు ఎవరైతే కష్టపడతారో భవిష్యత్తులో వారికే పదవులు వస్తాయని తెలిపారు. ఈ సమావేశానికి వచ్చిన నేతలు భవిష్యత్తులో ఎంపీలు, మంత్రులు కావచ్చని ఉత్సాహం నింపే ప్రయత్నం చేశారు.

## కవితను కాపాడేందుకు కేటీఆర్ బీజేపీకి కట్టు బానిసలా పనిచేస్తున్నారు

బీజేపీకి సహకరిస్తోందని ఆరోపించారు. బీఆర్ఎస్ బలహీనతలను ఆసరా చేసుకున్న బీజేపీ తమ రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటోందని మండిపడ్డారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు పాలకులు సొంత ప్రయోజనాలకే పెద్ద పీట వేశారని, దీంతో నిధులు ఇవ్వకపోయినా బీజేపీని ప్రశ్నించలేకపోయారని ఆరోపించారు. తద్వారా, రాష్ట్రం

అన్ని రంగాల్లో వెనుకబడిందని అన్నారు. బీజేపీ ప్రవేశ పెట్టిన బిల్లులకు బీఆర్ఎస్ పదేళ్లు మద్దతు ఇచ్చిందని అన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ నేతలు ప్రశ్నించడం వారి అజ్ఞానానికి నిదర్శనమని అన్నారు.

## నిద్ర మొహం బైడెన్... అమెరికా చరిత్రలోనే అత్యంత చెత్త ప్రెసిడెంట్

- మొదటి పేజీ తరువాయి

కారణంగా లక్షలాది మంది నేరస్థులు అమెరికాలోకి ప్రవేశించారని ట్రంప్ ఆరోపించారు. తాజాగా చేసిన వ్యాఖ్యలలో, ట్రంప్ బైడెన్‌నుద్దేశించి ఘాటు పదజాలం ఉపయోగించారు. "అమెరికా చరిత్రలోనే అత్యంత చెత్త అధ్యక్షుడైన జో బైడెన్, ప్రపంచవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది నేరస్థులను మన దేశంలోకి అనుమతించారు" అని పేర్కొన్నారు. ప్రమాదకరమైన, అనాలోచిత 'బహిరంగ సరిహద్దు' (Open Border) విధానం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని ఆయన విమర్శించారు. దేశంలోకి వచ్చిన వారిలో చాలామంది హంతకులు, మాదకద్రవ్యాల వ్యాపారులు ఉన్నారని, ప్రపంచంలోని అనేక జైళ్లు, మానసిక వైద్యశాలల నుంచి విడుదలైన వ్యక్తులు కూడా ఉన్నారని ట్రంప్ ఆరోపించారు. "ఈ హంతకులు, దుండగులను ఇక్కడి నుంచి పంపించివేయడం నా పని. దానికోసమే నన్ను ప్రజలు ఎన్నుకున్నారు... ఇలా చేయక తప్పడంలేదు, నన్ను క్షమించండి" అని ట్రంప్ స్పష్టం చేశారు. తన మద్దతుదారులను ఉద్దేశిస్తూ, 'మేక్ అమెరికా గ్రేట్ అగైన్' (MAGA) నినాదాన్ని కూడా ట్రంప్ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు

## ఆఫ్ఘనిస్థాన్ లో భూకంపం... భారత్, పాక్ లోనూ ప్రకంపనలు

- మొదటి పేజీ తరువాయి

నష్టం జరిగినట్లు తక్షణ సమాచారం లేదు. ఇదే సమయంలో పాకిస్థాన్‌లోనూ భూమి కంపించింది. భారత జాతీయ భూకంప అధ్యయన కేంద్రం (National Center for Seismology – NCS) వెల్లడించిన వివరాల ప్రకారం, శనివారం మధ్యాహ్నం 12:17 గంటలకు (భారత కాలమానం ప్రకారం) ఆఫ్ఘనిస్థాన్‌లో భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 5.8గా నమోదైంది. ఈ భూకంపం కారణంగా ఉత్తర భారతదేశంలోని ఢిల్లీ–ఎన్‌సీఆర్, జమ్మూకశ్మీర్ వంటి ప్రాంతాల్లో భూమి కొద్దిసేపు కంపించింది. శ్రీనగర్‌లోని ఒక కార్యాలయంలో పనిచేస్తున్న వ్యక్తి మాట్లాడుతూ, "నేను కూర్చున్న కుర్చీ కదలడంతో భూమి కంపించినట్లు గ్రహించాను" అని తెలిపారు. ప్రకంపనలతో కొద్దిసేపు ఆందోళన నెలకొన్నప్పటికీ, భారత్‌లో ఇప్పటివరకు ఎలాంటి నష్టం జరిగినట్లు వార్తలు రాలేదని, పరిస్థితిని అధికారులు పర్యవేక్షిస్తున్నారని తెలిసింది. కాగా, పాకిస్థాన్‌లో కూడా భూ ప్రకంపనలు సంభవించాయి. స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 11:47 గంటలకు 5.9 తీవ్రతతో భూకంపం వచ్చినట్లు పాకిస్థాన్ నేషనల్ సీస్మిక్ మానిటరింగ్ సెంటర్ (%చీూవీజ%) పేర్కొంది. దీని భూకంప కేంద్రం ఆఫ్ఘనిస్థాన్–తజికిస్థాన్ సరిహద్దు ప్రాంతంలో, భూమికి 94 కిలోమీటర్ల లోతున ఉన్నట్లు గుర్తించారు. పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్, లాహోర్, రావల్పిండి,

పెషావర్ నగరాలతో పాటు ఖైబర్ పఖ్తూన్‌ఖ్వా రాష్ట్రంలోని లోయర్ దిర్, బజౌర్, మలకంద్, నౌషెరా, దిర్ బాల, షబ్కదర్, మొహమండ్ వంటి పలు ప్రాంతాల్లో భూమి తీవ్రంగా కంపించింది. దీంతో ప్రజలు భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. అయితే, పాకిస్థాన్‌లో కూడా ఇప్పటివరకు ఎలాంటి ఆస్తి లేదా ప్రాణ నష్టం జరిగినట్లు సమాచారం లేదు. పాక్ లోని ఈ ప్రాంతంలో వారం రోజుల వ్యవధిలో భూకంపం రావడం ఇది రెండోసారి. గత శనివారం కూడా పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌తో పాటు ఖైబర్ పఖ్తూన్‌ఖ్వా, పంజాబ్ ప్రావిన్స్‌లలోని కొన్ని ప్రాంతాల్లో 5.5 తీవ్రతతో భూకంపం సంభవించిన విషయం తెలిసిందే. పాకిస్థాన్ భూకంపాల ముప్పు ఎక్కువగా ఉన్న ప్రాంతం కాగా, 2005లో సంభవించిన భారీ భూకంపం 74,000 మందికి పైగా ప్రాణాలను బలితీసుకుంది.

## ఏపీ టీడీపీ ఎమ్మెల్యేకు హైదరాబాద్ హైడ్రా షాక్

- మొదటి పేజీ తరువాయి

( ఏప్రిల్ 19 ) కొండాపూర్ లోని సర్వే నంబర్ 79లో ఉన్న ఎమ్మెల్యే ఫామ్ హౌస్ ను కూల్చేశారు హైడ్రా అధికారులు. ప్రభుత్వ స్థలం ఆక్రమించి ఫామ్ హౌస్ తో పాటు ఆఫీస్ నిర్మించినట్లు తెలిపారు అధికారులు. సుప్రీం కోర్టులో కేసు పెండింగ్ లో ఉండగా ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ నిర్మాణాలు చేపట్టారని..సర్వే నెంబర్ 79 లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని సుప్రీంకోర్టు ఆదేశాలిచ్చినట్లు తెలిపారు అధికారులు. సర్వే నంబర్ 79లో ఉన్న 39 ఎకరాల్లో ఉన్న కమర్షియల్ షెడ్లను కూల్చేశారు హైడ్రా అధికారులు. ఈ క్రమంలో కూల్చివేతలు అడ్డుకునేందుకు ప్రయత్నించారు ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ కుటుంబసభ్యులు. పోలీసు బందోబస్తు మధ్య ఫామ్ హౌస్ కూల్చివేతలు చేపట్టారు అధికారులు. సర్వే నంబర్ 79లో ఎలాంటి నిర్మాణంకు చేపట్టవద్దని బోర్డు ఏర్పాటు చేశారు అధికారులు.

## మజ్లిస్ పార్టీని గెలిపిస్తే వారిని పాతరేస్తాం

- మొదటి పేజీ తరువాయి

అన్నారు. హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరిస్తున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. కౌన్సిలర్లకు విప్ జారీ చేస్తామని, విప్ ధిక్కరించిన వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. కేటీఆర్ ప్రకటనపై రాజాసింగ్ స్పందించారు. ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరిస్తున్నామని ప్రకటించడంతో బీఆర్ఎస్ బండారం బట్టబయలు అయిందని రాజాసింగ్ అన్నారు. ఈ ఎన్నికల్లో మజ్లిస్ పార్టీని గెలిపించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ కుట్ర పన్నాయని ఆరోపించారు. ఈ మూడు పార్టీల మధ్య లోపాయికారి ఒప్పందం కుదిరిందని అన్నారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్పొరేటర్లు మజ్లిస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే వారి రాజకీయ భవిష్యత్తు ఖతమైనట్లే అని రాజాసింగ్ అన్నారు. ఓటింగ్‌లో పాల్గొనకపోవడం అంటే ప్రజాస్వామ్యాన్ని ధిక్కరించినట్లు అవుతుందని ఆయన పేర్కొన్నారు. కార్పొరేటర్లు అంతరాత్మ ప్రబోధానుసారం ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

## కుట్రలు, కుతంత్రాలతో విశాఖ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్నారు

పెన్ పవర్ డెస్క్:విశాఖ మేయర్ పీఠాన్ని కూటమి కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాస్వామ్యాన్ని కూటమి ఖూనీ చేసిందని వైసీపీ ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు అన్నారు. కుట్రలు, కుతంత్రాలతో మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్నారని విమర్శించారు. యాదవ మహిళకు మేయర్ పదవిని జగన్ ఇచ్చారని... ఆమెను అప్రజాస్వామికంగా కూటమి ప్రభుత్వం గద్దె దించిందని మండిపడ్డారు. చావుబతుకుల మధ్య కూటమి సర్కార్ మ్యాజిక్ ఫిగర్ కు చేరుకుందని కన్నబాబు ఎద్దేవా చేశారు. కూటమి పాలనలో అధర్మం రాజ్యమేలుతోందని అన్నారు. కూటమి నేతలకు గెలిచే బలం లేకపోయినా అవిశ్వాస తీర్మానం పెట్టారని... కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి గెలిచారని దుయ్యబట్టారు. విలువలు, విశ్వసనీయత లేని వ్యక్తి చంద్రబాబు అని మండిపడ్డారు. కూటమిని తట్టుకుని నిలబడ్డ వైసీపీ కార్పొరేటర్లకు చేతులెత్తి మొక్కుతున్నామని అన్నారు.

## విజయనగరం జిల్లా పోలీస్ స్టేషన్ లో శ్రీరెడ్డి

**పెన్ పవర్ డెస్క్:**నటి శ్రీరెడ్డిని విజయనగరం జిల్లా పూసపాటిరేగ పోలీసులు విచారిస్తున్నారు. ఎన్నికలకు ముందు ప్రస్తుత సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ లపై దారుణమైన వీడియోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన శ్రీరెడ్డి ఈరోజు పోలీస్ స్టేషన్ లో విచారణకు హాజరయింది. విచారణకు హాజరు కావాలంటూ పోలీసులు నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో ఆమె పోలీస్ స్టేషన్ కు వచ్చింది. పీఎస్ కు వచ్చిన ఆమెను పోలీసులు విచారిస్తున్నారు. జగన్ సీఎంగా ఉన్న సమయంలో శ్రీరెడ్డి అడ్డూఅదుపు లేకుండా చెలరేగిపోయింది. మహిళ అనే విచక్షణ కూడా లేకుండా సోషల్ మీడియా వేదికగా బండ బూతులు

మాట్లాడింది. అయితే ఎన్నికల్లో కూటమి గెలిచిన వెంటనే ఆమె స్వరం మార్చింది. తనను క్షమించాలని, ఇకపై రాజకీయాల గురించి మాట్లాడనని ఆమె వేడుకుంది. 'నారా లోకేశ్ అన్నయ్యా క్షమించండి' అంటూ బహిరంగంగా క్షమాపణలు కూడా చెప్పింది. అయితే ఆమెపై తీవ్ర ఆగ్రహంతో ఉన్న కూటమి కార్యకర్తలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో ఆమెపై కేసు నమోదు చేసిన పోలీసులు... విచారణకు హాజరు కావాలని నోటీసులు ఇచ్చారు. దీంతో ఆమె విచారణకు హాజరయ్యారు.

# దరూర్ లో భూ భారతి సదస్సు లో వాగ్వాదం

**జోగులాంబ గద్వాల: పెన్ పవర్:** జోగులాంబ గద్వాల జిల్లా దరూర్ మండల కేంద్రంలో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ అవగాహన సదస్సు రసాబాసాగా మారింది. మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి సంపత్, మాజీ జెడ్పీ చైర్మన్ సరిత లను స్టేజి మీదకు పిలవలేదని నాగర్ కర్నూల్ ఎంపీ మల్లురవి కిందనే కూర్చుని నిరసన వ్యక్తం చేసారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలోనే పోలీసులు, సరిత వర్గీయుల మధ్య వాగ్వివాదం జరిగింది. ...

# వక్ఫ్ బిల్లు మంచా చెడా అనేది ముస్లింలందరూ ఆలోచన చేయాలి

## ఎంఐఎం సభ పై రాజాసింగ్

**హైదరాబాద్:పెన్ పవర్:** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ చట్టంపై ఎంపి అసదుద్దీన్ ఓవైసీ సభ పెడుతున్నాడు. ఓవైసీ ఈ సభలోనైనా నిజం చెప్పే ప్రయత్నం చెయ్. నిజం చెప్పడానికి నీవు ఒప్పుకోవని అయన అన్నారు. ఎందుకంటే వక్ఫ్ భూములను కబ్జా చేసింది అమ్ముకున్నది, తక్కువ ధరకు లీజుకు ఇచ్చింది మీరే. వాటిని అమ్ముకున్నప్పుడు మీకు అవి అల్లా భూములని గుర్తు రాలేదా..? ముస్లింల్లారా ఓవైసీ మాటలను నమ్మకండి.. నమ్మితే మీరే నష్టపోతారు. వక్ఫ చట్టం వలన పేద ముస్లింలకు మంచి జరుగుతుంది. మీరు ఎన్ని చేసిన వక్ఫ చట్టం పైన కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గే అవకాశాలు లేవు. పార్లమెంట్లో వక్ఫ్ చట్టం పైన మాట్లాడేందుకు అవకాశం ఇచ్చారు. కానీ ఓవైసీ కి మాట్లాడే దమ్ము లేక మీడియాలో హైలైట్ కావాలని చట్టాన్ని చించి వచ్చారు. వక్ఫ బిల్లు మంచా చెడా అనేది ముస్లింలందరూ ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు.

# ఘనంగా బీజేపీ నేత వడ్డేపల్లి జన్మదిన వేడుకలు

**హైదరాబాద్: పెన్ పవర్:**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు జన్మదిన వేడుకలు కూకట్పల్లి వివేకానంద నగర్ లోని ఆయన నివాసం వద్ద ఘనంగా జరిగాయి.మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ పాల్గొని కేక్ కట్ చేసి వడ్డేపల్లి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మహిళలకు కుట్టు మిషన్లు,పేద మహిళలకు దుప్పట్లు పంపిణీ చేశారు.కూకట్పల్లి ప్రాంతంలో నిత్యం ప్రజా సమస్యలు వెలికితీస్తూ ప్రజల కోసం పనిచేస్తున్న స్తానిక జర్నలిస్టుల సంక్షేమానికి కోటి రూపాయల సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఈటెల మాట్లాడుతూ కూకట్పల్లి నియోజక వర్గంలో బీజేపీ ఓటు బ్యాంకు బాగా పెరిగిందని,రాబోయే రోజుల్లో ఇక్కడ జెండా ఎగరవేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.పేద ప్రజలకు అండగా ఉంటూ నిత్యం పేదల కోసం పాటుపడే పార్టీ బిజెపి అన్నారు.ఈరోజు ఎంతో మంది పేదలు అనారోగ్యంతో బాధపడుతున్న వారి కోసం వడ్డేపల్లి రాజు జన్మదినం సందర్భంగా రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం గర్వించదగ్గ విషయమన్నారు.

## దుబాయి లో హత్యకు గురైన ఇద్దరికి ఎయిర్ కార్గో వద్ద ప్రభుత్వం పక్షాన నివాళులు

ఇటీవల దుబాయి లో హత్యకు గురైన నిర్మల్ జిల్లా సోన్ మండల కేంద్రానికి చెందిన అష్టపు ప్రేమ్ సాగర్, జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం దమ్మన్నపేట కు చెందిన స్వర్గం శ్రీనివాస్ ల మృత దేహాలు కలిగిన శవపేటికలు శనివారం ఉదయం హైదరాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకున్నాయి. దుబాయి లోని సామాజిక సేవకులు గుండెల్లి నర్సింలు ఇండియన్ కాన్సులేట్ అధికారులతో, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో, కుటుంబ సభ్యులతో సమన్వయం చేసి మృత దేహాలు తరలింపులో సహకరించారు. హైదరాబాద్ ఎయిర్ కార్గో వద్ద ఎన్నారై అడ్వయిజరీ కమిటీ చైర్మన్ అంబాసిడర్ డా. బిఎం వినోద్ కుమార్, వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి, ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ అనిల్ ఈరవత్రి లు ఇద్దరు తెలంగాణ గల్ఫ్ కార్మికుల శవ పేటికలపై ప్రభుత్వం పక్షాన పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై అడ్వయిజరీ కమిటీ సభ్యులు చెన్నమనేని శ్రీనివాస రావు, నంగి దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. శవపేటిక లను హైదరాబాద్ నుంచి మృతుల స్వగ్రామాల వరకు రవాణా చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఉచిత అంబులెన్స్ లు ఏర్పాటు చేసింది.

## పశ్చిమ బెంగాల్ లో హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ విశ్వహిందూ పరిషద్ నిరసన

**మల్కాజిగిరి:పెన్ పవర్:** పశ్చిమ బెంగాల్ లో హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ విశ్వహిందూ పరిషద్ ఆధ్వర్యంలో ఆనంద్ బాగ్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషద్ కార్యకర్తలు పెద్దెతున పాల్గొన్నారు.

ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషద్ నాయకులు మాట్లాడుతూ దేశ పార్లమెంట్ లో ప్రవేశ పెడుతున్న చట్టాలపై నిరసన పేరుతో హిందువులను చంపుతున్నారని , పశ్చిమ బెంగాల్ లో హిందువులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని తక్షణమే పశ్చిమ బెంగాల్ లో రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్ చేసారు.

# వనస్థలిపురం ఇంజాపూర్ లో హైడ్రా కూల్చివేతలు

## పలు కాలనీలకు వెళ్ళే ప్రధాన రోడ్డును ఆక్రమించిన స్కూప్స్ ఐస్ క్రీమ్ కంపెనీ....

తుర్కయంజాల్ మున్సిపాలిటీ లోని సర్వేనెంబర్ 213, 214 ,215 ,216 లో రోడ్డుకు అడ్డంగా అక్రమ నిర్మాణా లు చేపట్టారు. దీంతో శ్రీరంగపురం కాలనీతో సుందరయ్య కాలనీ ఆపిల్ కాలనీ లక్ష్మీ నగర్ కాలనీ ఇందిరమ్మ కాలనీ ల తో పాటు సుమారు 7, 8 కాలనీలకు వెళ్లే రహదారి కబ్జాకు గురైంది. దీని చుట్టూ కొంతమంది వ్యక్తులు ప్రహరీ గోడ నిర్మించారు .దీంతో కాలనీవాసుల రాకపోకలకు ఎంతో అంతరాయం ఏర్పడింది .దీనిపై కాలనీవాసులు ఎన్నోసార్లు ఫిర్యాదులు చేసిన అధికారులు పట్టించుకోలేదు. అఖిలపక్షంగా ఏర్పడి ,జేఏసీగా ఏర్పడి సమస్యను అధికారులకు విన్నవించిన పట్టించుకున్న నాధుడే కరువయ్యాడని కాలనీవాసులు వాపోయారు. కానీ ఇప్పుడు ఒక ముత్యాలమ్మ అనే మహిళ ఒంటరి పోరాటం చేస్తూ హైడ్రాకు ఇచ్చిన ఫిర్యాదుతో హైడ్రాధికారులు స్పందించి ఈ అక్రమ నిర్మాణంగా చేపట్టిన ప్రహరీ గోడను కూల్చివేయడంతో మా సమస్యలు పరిష్కారం అయ్యాయని కాలనీవాసులు తెలిపారు. హైడ్రా అధికారుల పనితీరుపై హర్షం వ్యక్తం చేశారు అంతేకాకుండా హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఫుల్ మండి తింటే నగదు బహుమతులు

**హైదరాబాద్: పెన్ పవర్:**భోజన ప్రియులను ఆకట్టుకునేందుకు పలు హోటల్స్ , రెస్టారెంట్లు సరికొత్త కాన్సెప్ట్ తో ముందుకు వస్తున్నాయి. గిస్మత్ జైలు మండి రెస్టారెంట్ లో మండి ఛాలెంజ్ నిర్వహిస్తున్నామని... నిర్ణీత సమయంలోగా ఫుల్ మండి తిని ..నగదును గెలుచుకునే అవకాశం కల్పిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు .ఆసక్తి గత అభ్యర్థులు గిస్మత్ మండి రెస్టారెంట్ లో రిజిస్టర్ చేసుకోవాలని కోరారు. మండిలోని అన్ని ఆహార పదార్థులు తిని గెలుపొందిన వారికి 15 వేల రూపాయల నగదును అందజేయనున్నట్లు వారు వెల్లడించారు .

# ఇదెక్కడి చోద్యం...మంత్రి పదవి కోసం కమలా హారిస్ రికమండేషన్

**హైదరాబాద్, ఏప్రిల్ 19,పెన్ పవర్:** తెలంగాణ మంత్రి పదవి కోసం అమెరికా రికమండేషన్..ఏంటీ ఆశ్చర్యపోతున్నారా? అవును..సీఎం రేవంత్ మంత్రివర్గంలో బెర్త్ కోసం అమెరికా తాజా మాజీ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ కాంగ్రెస్ కీలక నేత రాహూల్ గాంధీకి సిఫారసు చేశారట. ఓ కాంగ్రెస్ ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇప్పించాలని కమలా హారిస్ నుంచి రికమండేషన్ లేఖ కూడా రావడంతో రాహూల్ గాంధీ అవాక్కయ్యారని ఢిల్లీ కాంగ్రెస్ వర్గాల్లో తెగ చర్చ జరుగుతోందట. తెలంగాణ మంత్రివర్గ విస్తరణ డైలీ సీరియల్ ను తలపిస్తోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ ఏర్పడి 16 నెలలు దాటిపోయింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా ఆయన మంత్రివర్గంలో మొత్తం 12 మంది ఉన్నారు. క్యాబినెట్ లో ఇంకా ఆరుగురికి అవకాశం ఉంది. దీంతో చాలా మంది సీనియర్ ఎమ్మెల్యేలు మంత్రి పదవులపై గంపెడాశలు పెట్టుకున్నారు. లోక్ సభ ఎన్నికల తరువాత మంత్రివర్గ విస్తరణ ఉంటుందని ఊరిస్తూ వస్తున్న కాంగ్రెస్ అధిష్టానం అప్పటి నుంచి వాయిదాలమీద వాయిదాలు వేస్తూనే వస్తోంది.మంత్రి పదవిని ఆశిస్తున్న ఆశావహులు అధికం కావడంతో ఇటీవల మంత్రివర్గ విస్తరణను కాంగ్రెస్ అధిష్టానం నిరవధికంగా వాయిదా వేసినట్లు గాంధీభవన్ వర్గాల్లో చర్చ నడుస్తోంది. క్యాబినెట్ విస్తరణ ఇదిగో అదిగో ఇన్నాళ్లూ ఊరిస్తూ వచ్చిన కాంగ్రెస్ అధిష్టానం చివరకు ఇప్పట్లో లేదనే సంకేతాలు ఇవ్వడంతో ఆశావహుల ఎమ్మెల్యేలంతా ఊసురుమంటున్నారు. పార్టీ అధిష్టాన తీరుపై కాస్తా గుర్రుగానే ఉన్నారట. అలా కొంతమంది ఎమ్మెల్యే అలకపాన్పు ఎక్కారంట. మంత్రి పదవులు మాకు ఇస్తారా లేదా ఏదో ఒకటి తేల్చిచెప్పాలని డిమాండ్ సైతం చేస్తున్నారంట.మంత్రివర్గ విస్తరణను కాంగ్రెస్ అధిష్టానం నిరవధికంగా వాయిదా వేసినప్పటికీ..తగ్గేదేలే అంటూ అమాత్య పదవులను ఆశిస్తున్న వాళ్లంతా ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారంట. సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ రెడ్డి నుంచి మొదలు ఢిల్లీ లెవల్లో ఎవరికి వారు మంత్రి పదవుల కోసం తెగ పైరవీలు చేస్తున్నారంట. ఇన్ని ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ తమకు మంత్రి పదవి దక్కుతుందో లేదోనన్న ఆందోళన సైతం వారిని వెంటాడుతోందట.ఇటువంటి సమయంలో ఇక్కడ ప్రయత్నిస్తే వర్కవుట్ అవుతుందో లేదో అన్న అనుమానంతో ఓ సీనియర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే ఏకంగా అమెరికా నుంచి రికమండేషన్ చేయించడం ఇప్పుడు కాంగ్రెస్ వర్గాల్లో సంచలనంగా మారింది. మంత్రి పదవి ఆశిస్తున్న ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన ఎమ్మెల్యే..ఏకంగా అమెరికా తాజా మాజీ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ తో ఢిల్లీలో ఉన్న కాంగ్రెస్ అధిష్టానానికి సిఫారసు చేయించారని తెలుస్తోంది.ఈ విషయం తెలిసిన మిగతా ఆశావహులంతా ఒక్కసారిగా షాక్ కు గురయ్యారంట. మంత్రి పదవి కోసం ఏకంగా అమెరికా నుంచే రికమండేషనా అంటూ ఆశ్చర్యపోతున్నారంట.సదరు కాంగ్రెస్ ఎమ్మెల్యేకి మంత్రి పదవి ఇచ్చేలా చొరవ తీసుకోవాలని అమెరికా మాజీ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్%ß%ఏఐసీసీ అగ్రనేత రాహూల్ గాంధీకి రికమెండ్ చేశారట. ఈ మేరకు రాహూల్ కు ఆమె ఓ లేఖ కూడా రాశారని కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. తెలంగాణ క్యాబినిట్ లో మంత్రి పదవి కోసం ఏకంగా అమెరికా మాజీ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ నుంచి లేఖ రావడంతో రాహూల్ గాంధీ సైతం అవాక్కయ్యారట.మంత్రి పదవి కోసం అమెరికా నుంచి రికమండేషన్ చేయించుకున్న ఆ ఎమ్మెల్యే ఎవరా అని పార్టీ నేతల ద్వారా ఆరా తీస్తున్నారట రాహూల్ గాంధీ.

ఇప్పుడీ విషయం ఏఐసీసీతో పాటు ఢిల్లీ రాజకీయవర్గాల్లో సంచలనం రేపుతోంది. ఓ రాష్ట్ర మంత్రి పదవి కోసం ఏకంగా అమెరికా నుంచి రికమండేషన్ చేయించుకోవడం కాంగ్రెస్ పార్టీ చరిత్రలోనే బహుశా ఇదే మొదటిసారి కావొచ్చన్న చర్చ జరుగుతోంది.యూఎస్ రికమండేషన్ విషయం కాస్తా%ß%విపక్ష పార్టీ అయిన బీఆర్ఎస్ కీలకనేతల చెవిన పడిందట. దీంతో ఇప్పుడు ఈ అంశంపై అధికార కాంగ్రెస్ తో పాటు బీఆర్ఎస్ లోనూ ఆసక్తికరమైన చర్చ జరుగుతోందట. ఇంతకీ కమలా హారిస్ సిఫారసు చేసిన ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేకు మంత్రి పదవి దక్కుతుందా లేదా అన్నదే ఇప్పుడు పొలిటికల్ సర్కిల్స్ లో ఉత్కంఠ రేపుతోందట.అగ్రరాజ్యం అమెరికా నుంచి రికమండేషన్ చేయించుకున్నా%ß% అసలు మంత్రివర్గ విస్తరణ ఎప్పుంటుందా అని ఆశావహులంతా కళ్లల్లో ఒత్తులు వేసుకొని మరీ ఎదురుచూస్తున్నారంట. పార్టీ తీరుపై అలకబూనిన సదరు ఆశావహ ఎమ్మెల్యేలంతా పార్టీ కీలక సమావేశాలకు సైతం డుమ్మాలు కొడుతూ తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారన్న టాక్ సైతం కాంగ్రెస్ వర్గాల్లో విన్పిస్తోంది.

# న్యాయమూర్తి ఇంట్లో నోట్ల కట్టలపై స్పందించాలి

## -మాజీ ఎంపీ చింతామోహన్

హైకోర్టు న్యాయమూర్తి ఇంట్లో నోట్ల కట్టల విషయంపై కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ హోంమంత్రి అమిత్ షా స్పందించాలని మాజీ ఎంపీ చింతా మోహన్ డిమాండ్ చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస్ గౌడ్ తో కలిసి మాట్లాడారు. ప్రస్తుతం అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తిగా బదిలీ అయినా యశ్వంత్ వర్మ ఇంట్లో నోట్లకట్టల ఆరోపణలు దేశం మొత్తం అలజడి సృష్టించినా ఈ డి ఐ టి ఎందుకు కేసులు నమోదు చేయలేదని ప్రశ్నించారు. రాజకీయ ప్రత్యర్థులపై సాధారణ వ్యక్తులపై ఈడిని ఐటీని ప్రయోగిస్తున్న కేంద్ర ప్రభుత్వం సుమారు 500 కోట్లకు పైగా నోట్లు కాలిపోయినట్లు ఆరోపణలు వచ్చిన విషయంపై ఎందుకు మిన్నకున్నారని ప్రశ్నించారు. ఏ స్థాయిలో అవినీతి జరిగితే ఆ స్థాయిలో నోట్ల కట్టలు బయటపడతాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఈ అంశంపై ప్రత్యేక దృష్టిసారించి సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. న్యాయవ్యవస్థపై నమ్మకాన్ని పెంపొందించాలని కోరారు. ఎస్సీ ఎస్టీ లకు ప్రభుత్వ టెండర్లలో కర్ణాటక తరహాలో ఇతర రాష్ట్రాలలో కూడా 24 పర్సెంట్ ప్రభుత్వం టెండర్లు ఇవ్వాలని కోరారు. బడా పారిశ్రామిక లకు గుజరాత్ వ్యాపారులకు మార్వాడీలకు మాత్రమే బ్యాంకులు రుణాలు మంజూరు చేస్తున్నాయని వారితోపాటు ఎస్సీ ఎస్టీ బీసీలకు సైతం రుణాలు మంజూరు చేయాలని కోరారు. పార్లమెంట్లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై ఈడీ కేసులు విచారకరమని అన్నారు అభివృద్ధి సంక్షేమ పథకాలపై నిత్యం ప్రశ్నిస్తున్న రాహుల్ గాంధీని రాజకీయంగా ఎదుర్కోలేకే రాజ్యాంగబద్ధ సంస్థలను అక్రమంగా వినియోగిస్తున్నారని ఆరోపించారు. కేంద్రం తన తీరు మార్చుకొని ప్రజలకు మంచి పాలన అందించాలని కోరారు.

# రైతు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

రైతు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ రైతులకు భరోసానిచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మంథని ఆధ్వర్యంలో మండలంలోని అక్కేపల్లి, మహబూబ్ పల్లి, నగరంపల్లి, పుట్టపాక, శ్రీరాంనగర్, లక్కేపూర్ గ్రామాల్లో శనివారం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మైదుపల్లి కేంద్రాన్ని డైరెక్టర్ కొత్త శ్రీనివాస్, గుమ్నూరు కేంద్రాన్ని సంఘ డైరెక్టర్ రావికంటి సతీష్ కుమార్, గాజులపల్లి కేంద్రాన్ని ఆర్టీఐ మెంబర్ మంథని సురేష్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అనేక విదేశి పర్యటనలు చేస్తూ మన రాష్ట్రానికి అనేక కంపెనీలు, పెట్టుబడులు తీసుకువస్తూ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని అన్నారు. రైతులకు రైతు భరోసా, రూ.2లక్షల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్లు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు మంజూరు చేస్తుందని అన్నారు. ఆరుగాలం శ్రమించి పంట పండించిన రైతులు దళారుల బారినపడి మోసపోకుండా ఉండేందుకు, ధాన్యం అమ్ముకోవడానికి వెళ్లే దూర భారాన్ని తగ్గించేందుకు వైఎస్ రాజశేఖర్ రెడ్డి హాయాంలోనే మంత్రి శ్రీధర్ బాబు ఊరూర వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమాల్లో సంఘ డైరెక్టర్లు మాచిడి రాజుగౌడ్, ఆకుల రాజబాబు, లెక్కల కిషన్ రెడ్డి, దేవళ్ల విజయ్ కుమార్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు నక్క నాగేంద్ర, నాయకులు మేదరబోయిన పర్వతాల్, బూడిద శంకర్, మంథని రాకేష్, పోరెడ్డి తిరుపతి రెడ్డి, గద్దల శ్రీనివాస్, ఎరుకల ప్రవీణ్, రమేష్ బాబు, సాదుల శ్రీకాంత్, తొగరి ఓదెలు, వేల్పుల రాజు, దాది క్రాంతి, పెంటరి రాజు, నరిగె శ్రీను, చాట్లపల్లి సంతోష్, పోయిల గట్టయ్య, పెయ్యల సురేష్, శంకర్, శీలం ప్రభాకర్, సవాయి గట్టయ్య, హుస్సేన్ భీ, మాదాసి పద్మ. సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, సంఘ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జై శ్రీ రామ్ వైభవేష్ఠి ని విజయవంతం చేయండి

## -మంథని విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షుడు కొండేల మారుతి

మంత్రపురి వేదికగా తలపెట్టిన జై శ్రీ రామ్ వైభవేష్ఠి నేపథ్యంలో స్వర్ణార్చన ప్రక్రియ గా కలం గళం లతో భక్త కోటి సహకరించి విజయ వంతం చేయాలని మంథని విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షుడు కొండేల మారుతి కోరారు. శనివారం మంథని విద్యార్థి యువత కార్యాలయంలో గోడపత్రికలను భగవద్గీత ప్రవచన కారిణి కొంజెర్ల ఉషారాణి శ్రీకాంత్ దంపతులు ఆవిష్కరించారు.జై శ్రీరామ్ నామం పదకొండు కోట్ల పదకొండు లక్షల పదకొండు వేల పదకొండు వందల పదకొండు అక్షరాలు లిఖించే కార్యక్రమం రానున్న అక్ష తృతీయ నాడు ప్రారంభం అవతుందని కొండేల మారుతి తెలిపారు. కలం గళం స్వరుపాల ప్రతి పాదిక గా కర్యాచరణ సంసిద్ధమౌతున్న జై శ్రీ రామ్ మహ యాగం లో అనేకులు పాల్గొనాలని ఆయన కోరారు. ఇందుకు అనుసంధానంగా మంత్రపురి హిందూత్వ శ్రేష్ట వర్దని వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. కలం గళం విశిష్ట రూపికల జైశ్రీరామ్ సమూహం ను వంద పదహారు దంపతులతో ఏర్పాట్లు చేస్తున్నామని సోమవారం సాయంత్రం నిర్వహించే సమవేశంలో భక్త కోటి పాల్గొనాలని మారుతీ కోరారు. ఈ సమావేశంలొ మంథని విశ్వ హిందు పరిషత్ అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్, మేడగోని రాజమౌళి గౌడ్, గట్టు నాగన్న, తాటి బుచ్చయ్య గౌడ్, బెజ్జంకి దిగంబర్, నారమల్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## - శాయంపేట మండలంలోని పలు గ్రామాల కళ్యాణలక్ష్మీ లబ్దిదారులకు చెక్కుల పంపిణీ

**జయశంకర్ భూపాలపల్లి:పెన్ పవర్:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా శాయంపేట మండలంలోని గట్లకనిపర్తి, మైలారం, పెద్దకోడేపాక, జోగంపల్లి, కొప్పుల వసంతాపూర్, సూర్యనాయక్ తండా, కాట్రపల్లి, ప్రగతి సింగారం, నేరేడుపల్లి, పత్తిపాక, శాయంపేట,పత్తిపాక గ్రామాలలో శనివారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని సూచించారు రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఎటువంటి అక్రమాలు చేయకూడదని, మిల్లు యజమానులు రైతులను మోసం చేయకూడదని సూచించారు. ఒకవేళ అక్రమాలు చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రైతులు పండించిన వరి ధాన్యమునకు బోనస్ రూ.500 ఇస్తున్నాము మరియు రుణమాఫీ చేసినాము అన్నారు.అనంతరం మండలంలోని రైతు వేదికలో పలు గ్రామాల కళ్యాణ లక్ష్మీ/షాధిముబారక్ 52 మంది లబ్ధిదారులకు 52,06032 రూ. విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు అండగా ఉంటుందని అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు,కళ్యాణ లక్ష్మీచెక్కులు ఎప్పటికప్పుడు లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మరియు ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెనక్కి తగ్గని స్మితా సబర్వాల్

**హైదరాబాద్, ఏప్రిల్ 19, పెన్ పవర్:**
తెలంగాణలో సర్వత్రా వివాదాస్పదమైన కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో ఏఐ ఫొటోను రీట్వీట్ చేసిన ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్‌కు తెలంగాణ పోలీసుల నోటీసులు ఇచ్చిన సంగతి తెలిసిందే. కాగా.. పోలీసుల నోటీసులకు స్మితా సబర్వాల్ ఏ మాత్రం వెరవడం లేదు. పోలీసులు నోటీసులు జారీ చేసినప్పటికీ ఏమాత్రం వెనక్కి తగ్గకుండా తనదైన శైలిలో.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్న ట్వీట్లను వరుసగా రీట్వీట్ చేస్తూ సంచలనం సృష్టిస్తున్నారు. కంచ గచ్చిబౌలి భూముల వివాదానికి సంబంధించి పలువురు రాజకీయ నేతలు, ఇతర వ్యక్తులు సోషల్ మీడియాలో చేసిన పోస్టులను డిలీట్ చేస్తున్నప్పటికీ, స్మితా సబర్వాల్ మాత్రం తన ట్వీట్‌ను తొలగించకపోగా.. ప్రభుత్వాన్ని ప్రశ్నించేలా రీట్వీట్లు చేస్తూ.. తగ్గేదేలే అన్న సంకేతాన్ని ఇస్తున్నారు.తాజాగా.. “ఒక స్త్రీ తనకోసం నిలబడే ప్రతిసారీ, ఆమె అందరు మహిళల కోసం నిలబడుతుంది..” అంటూ మాయా ఏంజెలో చెప్పిన సందేశాన్ని పోస్ట్ చేస్తూ ఓ మహిళా నెటిజన్ చేసిన ట్వీట్‌ని ఆమె రీట్వీట్ చేశారు. గతంలోనూ.. తాను చేసిన కొన్ని కామెంట్లు, పోస్టులు పెద్ద దుమారమే రేపినా.. ఏమాత్రం వెరవకుండా చివరివరకు తన మాట మీద నిలబడుతూ.. ఎదురైన ప్రతి సందర్భాన్ని ధైర్యంగా ఎదుర్కొన్నారు. కాగా.. ఇప్పుడు కంచ గచ్చిబౌలి భూముల విషయంలోనూ స్మితా సబర్వాల్ అదే ఆత్మస్థైర్యాన్ని కనబరుస్తున్నారు.కాగా.. కంచె గచ్చిబౌలి వివాదంలో ఏఐ ఫొటోను షేర్ చేసినందుకు గానూ పోలీసులు ఆమెకు నోటీసులు జారీ చేయగా.. అదే సందర్భంగా పలు ట్వీట్లను రీపోస్ట్ చేస్తూ.. ప్రభుత్వాన్ని ప్రశ్నించే ప్రయత్నం చేశారు. వాటిలో ముఖ్యంగా వంద ఎకరాల భూమిని పునరుద్ధరించాలంటూ సుప్రీం కోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాలకు సంబంధించిన ఒక ఫొటో ఉంది. ఈ ఫొటోను రీట్వీట్ చేయడం ద్వారా ఆమె ప్రభుత్వం ఆ ఆదేశాలను పట్టించుకోవడం లేదని పరోక్షంగా విమర్శిస్తున్నట్లు తెలుస్తోంది.అంతేకాకుండా, మరొక పోస్ట్‌లో “తెలంగాణ పోలీసులు సొంత ఐఏఎస్ అధికారికే నోటీసులు ఇస్తారా? ఇది దేనికి సంకేతం?” అంటూ ఇద్దరు మహిళలు పెట్టిన ట్వీట్‌ను స్మితా సబర్వాల్ రీపోస్ట్ చేశారు. ఈ రీట్వీట్ పోలీసుల చర్యను ప్రశ్నించే విధంగా ఉంది.ఇదిలా ఉండగా.. ఏఐతో రూపొందించిన బుల్డోజర్లు, నెమళ్లు, జింకలు ఉన్న రెండు పోస్టులను స్మితా సబర్వాల్ గతంలో రీపోస్ట్ చేయడం వివాదాస్పదమైంది. ఈ పోస్టులకు వివరణ ఇవ్వాలంటూ తెలంగాణ పోలీసులు ఆమెకు నోటీసులు జారీ చేశారు. అయినప్పటికీ, ఆమె ప్రభుత్వ వ్యతిరేక ట్వీట్లను రీట్వీట్ చేయడం కొనసాగించడంపై ఐఏఎస్ వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిణి ప్రభుత్వంతో బహిరంగంగా విభేదించడం, పోలీసుల నోటీసులను సైతం లెక్కచేయకుండా వ్యవహరించడంపై పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. స్మితా సబర్వాల్ తదుపరి చర్యలు ఎలా ఉండబోతాయో వేచి చూడాల్సి ఉంది.

ఏం చర్య తీసుకోవాలి...

స్మితా సభర్వాల్%ొ%తెలంగాణ ప్రభుత్వంలో పరిచయం అక్కర్లేని పేరు. బ్రిలియంట్ ఆఫీసర్ గా పేరున్న స్మితా సభర్వాల్..గత కేసీఆర్ సర్కార్ హయాంలో కీలక అధికారిగా%ొ% సీఎంవో లో



పనిచేశారు. నాటి సీఎం కేసీఆర్ కు అత్యంత విశ్వాసపాత్రురాలిగా%ొ%పేరున్న అధికారి. ఉద్యమ సమయంలో మెదక్ జిల్లా కలెక్టర్ గా ఆమె పెట్టిన కన్నీళ్ళే..తెలంగాణ వ్యాప్తంగా ఆమెకు బ్రాండ్ ను తెచ్చాయి. ఆ కన్నీళ్ళే..కేసీఆర్ సర్కార్ లో స్మితకు కీలక శాఖలు దక్కేలా చేశాయి. సీఎం సెక్రటరీగా ఎంట్రీ ఇచ్చిన స్మితా సభర్వాల్%ొ% కేసీఆర్ కోటరీలో అత్యంత కీలకంగా మారిపోయారు. ప్రిన్సిపల్ సెక్రటరీ ఇరిగేషన్, మిషన్ భగీరథలకు పనిచేస్తూ..కేసీఆర్ డ్రీమ్ ప్రాజెక్టు అయిన కాళేశ్వరం ప్రాజెక్ట్ పై ప్రత్యేక పర్యవేక్షణ అధికారిగా స్మిత పనిచేశారు. ఇలా తొమ్మిదిన్నరేళు%ొ% స్మితా సభర్వాల్ కేసీఆర్ సర్కార్ హయాంలో ఓ వెలుగు వెలిగారు. దీంతో ఆమెకు ఎదురు చెప్పే అధికారే లేకుండా పోయారు.ఇక మేయిన్ మీడియాకు దూరంగా%ొ%సోషల్ మీడియాలో యమ యాక్టివ్ గా ఉండటం స్మితా స్టైల్. ఇలా ఫేస్ బుక్, ఇన్ స్టాగ్రామ్, ఎక్స్, వాట్సాప్ ఇలా..సోషల్ మీడియాలో తన పోస్టులతో తీవ్ర దుమారం రేపడం స్మితా సభర్వాల్ స్పెషల్. ఆమె కన్నీళ్ళ పోస్ట్ నుండి మొదలుకొని ట్రైనీ ఐఏఎస్ పూజా కేద్ కర్ నకిలీ వైకల్యం వెలుగులోకి వచ్చిన సందర్భంలో సివిల్ సర్వీస్ లో దివ్యాంగులకు రిజర్వేషన్లు అవసరమా? అంటూ ఆమె పెట్టిన పోస్ట్ తెగ వివాదాస్పదమైంది.అంతేకాదు గుజరాత్ లో బిల్కిస్ బానో పై లైంగికదాడికి పాల్పడిన దోషుల విడుదలపై స్మితా ట్వీట్ మరోసారి కాంట్రవర్సికి తెరతీశారు. అధికారిగా ఉంటూ..బీఆర్ఎస్ ఎజెండాతో ట్వీట్ చేస్తారా అంటూ%ొ%.. గల్లీ నుండి..ఢిల్లీ వరకు బీజేపీ నేతల ఆగ్రహానికి గురైయ్యారు స్మితా. ఇక సీఎంగా రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించినా..కనీసం కర్టసీకి కూడా%ొ%సీఎంను కలువకపోవడం..మంత్రి సీతక్క ముందు కాలుమీద కాలేసుకుని కూర్చోవడం నెట్టింట్లో తీవ్ర దుమారం రేపింది. ఇలా ఆమె అనేక విమర్శలను మూటకట్టుకున్నారన్న చర్చ సోషల్ మీడియాలో జరుగోతంది. ఇక ఎక్స్, ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్ లలో ఆమె పెట్టే టాటూస్ ఫోటోలు యమ ట్రెండింగ్ గా మారడంతో స్మితపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తిన సందర్భాలు కూడా ఉన్నాయనే చర్చ నడుస్తోంది.ఇక ఇప్పుడు కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో సర్కార్, ప్రతిపక్షాల మధ్య పెద్ద పోరాటమే జరుగుతోంది. సెంట్రల్ వర్సిటీ భూములు అంటూ అక్కడ జింకలు, నెమళ్ళు ఉన్నాయంటూ..ఏఐ ఫోటోలను క్రియేట్ చేసి ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం జరుగుతుంటూ సర్కార్ విమర్శలు గుప్పించింది. దీంతో ఆ ఫోటోలను పోస్ట్ చేసిన చాలామంది సెలబ్రిటీలు, పొలిటీషియన్స్ తర్వాత తొలగించారు. అయితే స్మితా సభర్వాల్ మాత్రం మార్చి 31న హాయ్ హైదరాబాద్ అనే ఎక్స్ హ్యాండిల్ పోస్టు చేసిన గిబ్లీ ఫొటోను రీపోస్ట్ చేశారుఅందులో మష్రూమ్ రాక్ ఎదుట భారీగా బుల్డోజర్లు ఉన్నట్లు%ొ%అలాగే వాటి ముందు నెమళ్లు, జింకలు ఉన్నాయి. ఈ పోస్టుని ఐఏఎస్ స్మితా సబర్వాల్ తన ఎక్స్ ఖాతాలో సేవ్ హెచ్ సీయూ అంటూ రీపోస్టు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన పోలీసులు ఫేక్ ఫొటోగా తేల్చారు. దీంతో స్మితా సభర్వాల్ కు తెలంగాణ పోలీసులు నోటీసులు జారీ చేయడం ఇప్పుడు హాట్ హాట్ గా మారింది.అయితే పోలీస్ నోటీసులు తనకు అందలేదు అంటూనే స్మితా సభర్వాల్ మరో పోస్టును రీట్వీట్ చేశారు. సుప్రీంకోర్టు వంద ఎకరాలను పునరుద్దరించండి అంటూ ఉన్న ఆర్టికల్ ను రీట్వీట్ చేసి మండుతున్న అగ్గికి మరింత ఆజ్యం పోశారన్న చర్చ నడుస్తోంది. దీంతో ఇప్పుడు స్మితా వ్యవహారం ఐఏఎస్, పొలిటిక్స్ వర్గాల్లో తీవ్రం దుమారం రేపుతుందట. ఇలాంటి పోస్టులపై సీఎం రేవంత్ సీరియస్ గా ఉండటంతో ఇలా పోస్ట్ లు చేసిన వారిపై కేసులు నమోదు చేస్తున్నారు పోలీసులు. ఇలాంటి పరిస్థితుల్లో చాలామంది తమ పోస్ట్ లను తొలగించుకున్నప్పటికి స్మితా మాత్రం లైట్ తీసుకున్నారట. అంతేకాదు రీ ట్వీట్లతో మరింత హీటెక్కిస్తున్నారు.దాదాపు 20 ఏళు%ొ%గా ఐఏఎస్ సర్వీసులో ఉండి వివిధ శాఖల్లో కీలకంగా పనిచేసిన స్మితా సభర్వాలకు రూల్స్ కు విరుద్ధంగా పోస్టులు చేస్తున్నారా? లేదా రూల్స్ కు లోబడే సామాజిక అంశాలను ఇలా ప్రశిస్తున్నారా అన్నది చర్చనీయాంశంగా మారింది. గతంలో కేసీఆర్, కేటీఆర్ కు అత్యంత విశ్వాసపాత్రురాలిగా పనిచేసిన స్మితా..ఇప్పుడున్న ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేలా వ్యవహరిస్తున్నారనే విమర్శలు కాంగ్రెస్ శ్రేణుల నుంచి వ్యక్తమవుతున్నాయి.ఇప్పటివరకు సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులను ఆమె పట్టించుకోకపోవడంతో ఆమె వ్యవహారశైలి ప్రభుత్వ పెద్దలకు టార్గెట్ గా మారిందట. మరి ఇలాంటి పరిస్థితుల్లో రేవంత్ సర్కార్..స్మితా సభర్వాల్ వ్యవహారాన్ని ఎలా డీల్ చేయబోతుంది? దీనిపై స్మితా సభర్వాల్ ఏరకంగా ముందుకు వెళ్లనుందనేదే ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తి రేపుతుంది.

# ఇక మెట్రో మోత...

**హైదరాబాద్, ఏప్రిల్ 19, పెన్ పవర్:**
హైదరాబాద్ మెట్రో యాజమాన్యం టికెట్ రేట్ల పెంపుకోసం ప్రయత్నించినా ప్రభుత్వం ఒప్పుకోలేదు. దీంతో ఆ తర్వాత మెల్ల మెల్లగా రాయితీలు తొలగిస్తూ వచ్చారు. తాజాగా మరోసారి రేట్ల పెంపుపై చర్చ నడుస్తోంది. నష్టాల్లో నడుస్తున్న మెట్రోకు చార్జీల పెంపుతో ఊరట లభిస్తుందని అంటున్నారు. అదే జరిగితే హైదరాబాద్ లో మెట్రో ప్రయాణం మరింత భారం అవుతుంది.ఇటీవల బెంగళూరు మెట్రోలో 44శాతం మేర చార్జీలు పెంచారు. దీంతో హైదరాబాద్ మెట్రో చార్జీల అంశం మరోసారి చర్చల్లోకి వచ్చింది. ప్రస్తుతం హైదరాబాద్ మెట్రోలో రూ.10 కనిష్ట టికెట్ ధర. గరిష్టంగా రూ.60 గా ఉంది. అయితే స్టూడెంట్ పాస్ లు, హాలిడే సేవర్ కార్డ్ లతో ఇన్నాళ్లు మెట్రో ప్రయాణికులు కాస్త ఊరట పొందారు. కానీ ఇటీవల వాటిని కూడా యాజమాన్యం రద్దు చేసింది. దీంతో రాయితీలు పూర్తిగా ఎత్తేసినట్టయింది. అంటే ఒకరకంగా చార్జీల పెంపుకి రంగం సిద్ధమవుతున్నట్టే లెక్క.కరోనా టైమ్ లో హైదరాబాద్ మెట్రో భారీగా నష్టాలు చవిచూసింది. ఆ తర్వాత కూడా మెట్రో నిర్వహణ మేనేజ్ మెంట్ కి పెద్దగా గిట్టుబాటయ్యేలా కనపడ్డంలేదు. అడ్వర్టైజ్ మెంట్ లు, రైల్వే స్టేషన్లలో వ్యాపార కార్యకలాపాలు.. ఇలా చార్జీలు కాకుండా ఇతరత్రా ప్రయత్నాలు చేసినా పెద్దగా ఫలితం కనపడ్డంలేదు. దీంతో చార్జీల పెంపు అనివార్యంగా మారిందని యాజమాన్యం చాన్నాళ్లుగా చెబుతూ వస్తోంది. అయితే చార్జీలు పెంచితే ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుందనే అనుమానంతో ప్రభుత్వం కాస్త ఆలోచిస్తోంది. దీంతో మెట్రో చార్జీల పెంపు కొన్నాళు%ొ%



గా వాయిదా పడుతోంది.గత ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి హైదరాబాద్ మెట్రో నిర్మాణ సంస్థ అయిన ఎల్ అండ్ టి సంస్థ తన మొత్తం నష్టాలను రూ. 6,500 కోట్లుగా ప్రకటించింది. ఇందులో మెట్రో భాగం కూడా ఉంది. ఈ భారాన్నుంచి బయటపడాలంటే మిగతా వ్యాపారాల్లో లాభాలు రావడంతోపాటు, మెట్రోలో కూడా నష్టాలు తగ్గాలి. అంటే కచ్చితంగా చార్జీలు పెంచడం ఒక్కటే మార్గం అని ఎల్ అండ్ టి సంస్థ ప్రభుత్వానికి తేల్చి చెప్పింది. కరోనా కాలంలో మెట్రో తీవ్రంగా నష్టపోయినట్టు తెలుస్తోంది. గతంలో ఫేర్ అండ్ ఫిక్సేషన్ కమిటీ కూడా మెట్రో చార్జీల పెంపుకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కానీ అది కార్యరూపం దాల్చలేదు.కనిష్ట చార్జీ రూ.10 అంటే కచ్చితంగా అది ప్రయాణికులకు వెసులుబాటుగానే ఉంటుంది. కానీ ఈ టికెట్ పై మెట్రోకి పెద్దగా వచ్చేదేమీ లేదు. ఇక గరిష్ట టికెట్ విషయంలో కూడా ఇతరత్రా ప్రైవేటు ప్రయాణ సాధనాలకంటే మెట్రో ప్రయాణం చాలా చౌక. వాస్తవానికి మెట్రో రైల్ ప్రాజెక్ట్ విషయంలో ప్రయాణికులనుంచి వసూలు చేసే చార్జీలకంటే ఇతరత్రా ఆదాయ మార్గాలపైనే యాజమాన్యాలు ఎక్కువగా ఆధారపడుతుంటాయి. కానీ హైదరాబాద్ మెట్రో విషయంలో అవి కూడా అంతంతమాత్రంగానే ఉన్నాయని అంటున్నారు. మరోవైపు మెట్రో ఎక్స్ టెన్షన్ కి కూడా రంగం సిద్ధమవుతోంది. ఈ దశలో చార్జీల పెంపు అనివార్యం అని తేలింది. మరి దీనిపై ప్రకటన ఎప్పుడు ఉంటుందో చూడాలి.

## ఏసీబీ వలలో మరో అవినీతి అధికారి

**విజయనగరంధ:** పెన్ పవర్:డెంకాడ మండల తహసీల్దార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు సోదాలు జరిపారు. అక్కడి వీఆర్ఓ లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కాడు. లి బొడ్డవలస పంచాయితీ వీఆర్ఓ శ్రీనివాసరావు లంచం తీసుకుంటుండగా ఏసీబీకి అధికారులకు చిక్కారు. లి బొడ్డవలస గ్రామానికి చెందిన ఓ రైతు వద్ద నుంచి డబ్బులు డిమాండ్ చేయడంతో ఏసీబీ అధికారులును రైతు ఆశ్రయించాడు. రైతు ఫిర్యాదు మేరకు తహసీల్దార్ కార్యాలయం పై దాడులు చేయగా నగదు తీసుకుంటుంగా ఏసీబీకి చిక్కాడు.

## కాలేజీ భవనం నుంచి దూకి విద్యార్థిని ఆత్మహత్య

**సూర్యాపేట: పెన్ పవర్:** చిలుకూరు (మం) గేట్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థిని సూసైడ్ చేసుకుంది. బీటెక్ విద్యార్థిని కృష్ణవేణి కాలేజ్ భవనం పై నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ఆత్మహత్య కు ముందు తల్లితోనే హాస్టల్ గదిలో కృష్ణవేణి వుంది. శనివారం తెలవారుజామున కాలేజ్ భవనం పై నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. కాలేజీ యాజమాన్య వేధింపులే ఆత్మహత్యకు కారణమా ? కుటుంబ కలహాలేమైనా ఉన్నాయా ? అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు.

## మహిళా రైతు ఆత్మహత్య, కుటుంబ సభ్యుల అందోళన

**సూర్యాపేట:** పెన్ పవర్:నాగారం (మం) ఫణిగిరి గ్రామంలో పురుగుల మందు తాగి మహిళా రైతు వట్టే భద్రమ్మ (62) ఆత్మహత్య చేసుకుంది. వరి చేను కోయకుండా కొందరు వ్యక్తులు ఇబ్బందులకు గురిచేయడంతో మనస్థాపానికి గురైన భద్రమ్మ ఆత్మహత్యకు పాల్పడింది. భద్రమ్మ మరణానికి కారణమైన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేసారు. మృతదేహం పోస్ట్ మార్టం కు తరలించకుండా అడ్డుకున్నారు.

## అరెస్ట్ చేసిన పోలీసులపై కిడ్నాప్ కేసు

**హైదరాబాద్:** పెన్ పవర్:చీటింగ్ కేసులో నిందితుడు జస్బిందర్ సింగ్ (28)ను హైదరాబాద్ పోలీసులు కోల్ కతాలో అరెస్ట్ చేసారు. తమకు సమాచారం ఇవ్వకుండా పోలీసులు అరెస్ట్ చేయడంతో కోల్ కతా పోలీసులు కిడ్నాప్ కేసు నమోదు చేసారు. నిందితుడు జస్బిందర్ సింగ్ చీటింగ్ చేసి కోల్ కతా పారిపోయాడు. స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వకుండా గోల్కొండ పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి తీసుకువచ్చారు. దాంతో కోల్ కతా పోలీసులు కిడ్నాప్ కేసు నమోదు చేసారు.

## టీడీపీ కైవసమయిన జీవీఎంసీ

**విశాఖపట్నం: పెన్ పవర్:** గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరే షన్ పీఠం టీడీపీ కైవసమైంది. జీవీఎంసీ మేయర్ హరి వెంకటకుమారిపై ఎన్డీయే కూటమి ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. 74 మంది కూటమి నేతలు హాజరై అవిశ్వాస తీర్మానానికి అనుకూలం గా ఓటేశారు. దీంతో మేయర్ పీఠం కూటమి కైవసం చేసుకుంది. ఈ సమావేశాన్ని వైసీపీ బహిష్కరిం చింది.

## కొండాపూర్ ఆర్టీఏ కార్యాలయం సమీపంలో హైడ్రా కూల్చివేతలు

**రంగారెడ్డి: పెన్ పవర్:** కొండాపూర్ ఆర్టీఏ కార్యాలయం సమీపంలో హైడ్రా కూల్చివేతలు ప్రారంభమయ్యాయి. హఫీజ్ పేట్ సర్వేనెంబర్ 79 లోని 39 ఎకరాల భూమిపై స్థల వివాదం వుంది. వసంత హౌస్ పేరుతో నూతన కార్యాలయం నిర్మాణం తో పాటు భారీ షెడ్ల ఏర్పాటు చేసారు. స్థల వివాదం పై హైడ్రా కు ఫిర్యాదు రావడంతో భారీ పోలీసు బందోబస్తు మధ్య కార్యాలయం కూల్చివేతలు జరిగాయి. స్థలం చుట్టూ ఉన్న ఫెన్సింగ్ తోపాటు భారీ షెడ్లను జేసిబిలతో తొలగించారు.

## చిన్నారిని ఓదార్చిన హరీష్ రావు

**సిద్దిపేట: పెన్ పవర్:** సిద్దిపేటలో విద్యార్థులకు భద్రంగా ఉండాలి... భవిష్యత్ లో ఎదగాలి అవగాహన కార్యక్రమంలో మాజీ మంత్రి హరీష్ రావు కంటతడి పెట్టారు. ఓ చిన్నారి మాట్లాడుతూ తన తండ్రి చనిపోయిన తల్లి చదివిస్తుందని కంటతడి పెట్టుకుంది. హరీష్ రావు చిన్నారిని దగ్గరికి పిలిచి ఓదార్చారు. చిన్నారితో పాటు కంటతడి పెట్టుకున్నారు.

## దరూర్ లో భూ భారతి సదస్సు లో వాగ్వాదం

**జోగులాంబ గద్వాల: పెన్ పవర్:** జోగులాంబ గద్వాల జిల్లా దరూర్ మండల కేంద్రంలో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ అవగాహన సదస్సు రసాబాసాగా మారింది. మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి సంపత్, మాజీ జెడ్పీ చైర్మన్ సరిత లను స్టేజి మీదకు పిలవలేదని నాగర్ కర్నూల్ ఎంపీ మల్లురవి కిందనే కూర్చుని నిరసన వ్యక్తం చేసారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలోనే పోలీసులు, సరిత వర్గీయుల మధ్య వాగ్వివాదం జరిగింది.

## వక్ఫ్ బిల్లు మంచా చెడా అనేది ముస్లింలందరూ ఆలోచన చేయాలి

### ఎంఐఎం సభ పై రాజాసింగ్

**హైదరాబాద్:** పెన్ పవర్:కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ చట్టంపై ఎంపి అసదుద్దీన్ ఓవైసీ సభ పెడుతున్నాడు. ఓవైసీ ఈ సభలోనైనా నిజం చెప్పే ప్రయత్నం చెయ్. నిజం చెప్పడానికి నీవు ఒప్పుకోవని అయన అన్నారు. ఎందుకంటే వక్ఫ్ భూములను కబ్జా చేసింది అమ్ముకున్నది, తక్కువ ధరకు లీజుకు ఇచ్చింది మీరే. వాటిని అమ్ముకున్నప్పుడు మీకు అవి అల్లా భూములని గుర్తు రాలేదా..? ముస్లింల్లారా ఓవైసీ మాటలను నమ్మకండి.. నమ్మితే మీరే నష్టపోతారు. వక్ఫ్ చట్టం వలన పేద ముస్లింలకు మంచి జరుగుతుంది. మీరు ఎన్ని చేసిన వక్ఫ్ చట్టం పైన కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గే అవకాశాలు లేవు. పార్లమెంట్లో వక్ఫ్ చట్టం పైన మాట్లాడేందుకు అవకాశం ఇచ్చారు. కానీ ఓవైసీ కి మాట్లాడే దమ్ము లేక మీడియాలో హైలైట్ కావాలని చట్టాన్ని చించి వచ్చారు. వక్ఫ్ బిల్లు మంచా చెడా అనేది ముస్లింలందరూ ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు.

## ఘనంగా బీజేపీ నేత వడ్డేపల్లి జన్మదిన వేడుకలు

**హైదరాబాద్:** పెన్ పవర్:బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు జన్మదిన వేడుకలు కూకట్పల్లి వివేకానంద నగర్ లోని ఆయన నివాసం వద్ద ఘనంగా జరిగాయి.మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ పాల్గొని కేక్ కట్ చేసి వడ్డేపల్లి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మహిళలకు కుట్టు మిషన్లు,పేద మహిళలకు దుప్పట్లు పంపిణీ చేశారు.కూకట్పల్లి ప్రాంతంలో నిత్యం ప్రజా సమస్యలు వెలికితీస్తూ ప్రజల కోసం పనిచేస్తున్న స్తానిక జర్నలిస్టుల సంక్షేమానికి కోటి రూపాయల సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఈటెల మాట్లాడుతూ కూకట్పల్లి నియోజక వర్గంలో బీజేపీ ఓటు బ్యాంకు బాగా పెరిగిందని,రాబోయే రోజుల్లో ఇక్కడ జెండా ఎగరవేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.పేద ప్రజలకు అండగా ఉంటూ నిత్యం పేదల కోసం పాటుపడే పార్టీ బిజెపి అన్నారు.

## ప్రాంతీయ భాషల్లో ఇంజనీరింగ్...

**హైదరాబాద్, ఏప్రిల్ 19, పెన్ పవర్:** గతంలో ఎంబీబీఎస్ పాఠ్యపుస్తకాలు, మెడికల్ విద్యను ప్రాంతీయ భాషల్లో ప్రవేశ పెట్టిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు ఇంజనీరింగ్ విద్యలోనూ పలు మార్పులు చేసేందుకు కసరత్తు చేస్తుంది. ఇందులో భాగంగా ఇంజనీరింగ్ డిప్లొమా, డిగ్రీ కోర్సులకు సంబంధించిన పాఠ్యపుస్తకాలను ప్రాంతీయ భాషల్లో అందించడానికి అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ) చర్యలు చేపడుతోంది. స్థానిక భాషల్లో ఇంజినీరింగ్ పాఠ్య పుస్తకాలను అందించడానికి కసరత్తు చేస్తోంది. వివిధ విభాగాల్లో ఇప్పటికే కార్యచరణ ప్రారంభించారు కూడా. తద్వారా ప్రాథమిక, హైస్కూల్ విద్యను మాతృభాషలో చదువుకుని ఇంజినీరింగ్‌లో ఆంగ్లమాధ్యమంతో ఇబ్బందులు పడుతున్న వారు స్థానిక భాషలోనే చదువుకుని అర్థం చేసుకునేందుకు వీలుకల్పిస్తోందని ఓ ఇంటర్వ్యూలో %ూ×జుజు% ఛైర్మన్ ప్రొఫెసర్ టీజీ సీతారాం తెలిపారు. మొదటి, రెండవ సంవత్సరం ఇంజనీరింగ్ డిప్లొమా, డిగ్రీ కోర్సులకు సంబంధించిన దాదాపు 600 పాఠ్యపుస్తకాలను ఇప్పటికే 12 ప్రాంతీయ భాషలలో తయారు చేసి అప్‌లోడ్ చేశామని చెప్పారు. వీటిలో హిందీ, అస్సామీ, బెంగాలీ, గుజరాతీ, కన్నడ, మలయాళం, మరాఠీ, ఒడియా, పంజాబీ, తమిళం, తెలుగు, ఉర్దూ భాషల్లో కూడా పాఠ్యపుస్తకాలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. మూడవ, నాల్గవ సంవత్సరం పాఠ్యపుస్తకాలు త్వరలోనే పూర్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు.2026 డిసెంబర్ నాటికి 12 భారతీయ భాషల్లో పూర్తి స్థాయిలో ఇంజినీరింగ్ డిప్లొమా, డిగ్రీ కోర్సుల్లో పాఠ్యపుస్తకాలను ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించారు. దీంతో త్వరలోనే హిందీ, అస్సామీ, బెంగాలీ, గుజరాతీ, కన్నడ, మలయాళం, మరాఠీ, ఒడియా, పంజాబీ, తమిళం, తెలుగు, ఉర్దూ.. మొత్తం 12 ప్రాంతీయ భాషల్లో బోధనకు ప్రణాళిక సిద్ధం చేసింది. ఇప్పటికే మొదటి, రెండో సంవత్సరానికి సంబంధించిన పుస్తకాల రూపకల్పనలో నిమగ్నమయింది. సాంకేతిక విద్యా వ్యవస్థలో భాషా అవరోధాన్ని నివారించడానికి ఏఐసీటీఈ గతంలోనే ప్రాంతీయ భాషలో ఇంజినీరింగ్ విద్యను ప్రవేశపెట్టింది. దేశ వ్యాప్తంగా 18 ఇంజినీరింగ్ కళాశాలల్లో బీటెక్ ప్రోగ్రామ్ కోసం 11 ప్రాంతీయ భాషల్లో 1140 సీట్లను ఏఐసీటీఈ ఆమోదించింది. తొలి ఏడాది 2021%–%22లో కేవలం 233 సీట్లు, ఆ తర్వాత ఏడాది 2022%–%23లో 683 సీట్లు, 2023%–%24లో 928 సీట్లలో విద్యార్థులు చేరారు.ఇంజినీరింగ్‌లో సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్ వంటి కోర్సుల్లో ప్రాంతీయ భాషల్లో పాఠ్య పుస్తకాలను ఏఐసీటీఈ రూపొందిస్తోంది. ఈ పుస్తకాలను స్థానిక భాషల్లో వేగంగా తర్జుమా చేసేందుకు కృత్రిమమేధ సాయాన్ని తీసుకుంటోంది. దాదాపు 80 శాతం కచ్చితత్వంతో 10 నిమిషాల్లో పుస్తకాన్ని తర్జుమా చేస్తోంది. మిగిలిన 20 శాతం తప్పొప్పులను నిపుణులు సరిదిద్దుతున్నారు. భారత రాజ్యాంగంలో 22 గుర్తింపు పొందిన భాషలు ఉన్నప్పటికీ, నిధుల పరిమితుల కారణంగా ప్రస్తుత దృష్టి 12 ప్రధాన భాషల్లో మాత్రమే అనువదిస్తోంది. అయితే ఈ చొరవ తప్పనిసరి కాదని, వారి మాతృభాషలో చదువుకోవడంలో మరింత సౌకర్యంగా ఉన్న విద్యార్థులకు ఇది ఒక ఆప్షన్ మాత్రమేనని సీతారాం అంటున్నారు. కెనడా, స్విట్జర్లాండ్ దేశాలు ఫ్రెంచి, జర్మన్ వంటి స్థానిక భాషల్లో ఉన్నత విద్యను అందిస్తున్నాయని, ఇదే బాటలో రష్యా, చైనా, జపాన్ కూడా ఉన్నట్లు తెలిపారు. ఈ ప్రయత్నం గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్యను మరింత అందుబాటులోకి తేవడానికి దోహదం చేస్తుందని AICTE ఛైర్మన్ ప్రొఫెసర్ టీజీ సీతారాం వివరించారు.

### కారును ఢీకొన్న ఆర్టీసీ ఎలక్ట్రికల్ బస్సు

## ప్రయాణికులు క్షేమం

**కరీంనగర్: పెన్ పవర్:** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట టోల్ గెట్ వద్ద ఆర్టీసీ ఎలక్ట్రికల్ బస్సు బీభత్సం సృష్టించింది. హైదరాబాద్ వైపు వెళ్తున్న కారును ఎలక్ట్రికల్ ఆర్టీసీ బస్సు వెనుక నుండి వేగంగా ఢీ కొట్టింది. కారు వెనుక అద్దాలు ధ్వంసమయ్యాయి. డ్రైవర్ నిర్లక్ష్యం వల్లనే ఈ ప్రమాదం జరిగినట్లు ప్రయాణికులు తెలిపారు. ఎలక్ట్రిక్ బస్సు పట్ల అవగాహన లేకపోవడం బస్సు స్పీడ్ ను అంచనా వేయకపోవడం వలన ప్రమాదం జరిగినట్లు భావిస్తున్నారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బస్సు డ్రైవర్ అతివేగం అజాగ్రత్తగా నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని తెలుస్తుంది. బస్సులోని సిసి కెమెరాలో రికార్డు అయిన విజువల్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది..

## చర్లపల్లికి దారేదీ...

**హైదరాబాద్, ఏప్రిల్ 19, పెన్ పవర్:** సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి పనులు ఊపందుకున్నాయి. ఈ క్రమంలో ప్రయాణికులకు కొంత అసౌకర్యం తప్పడం లేదు. స్టేషన్లో జరుగుతున్న నిర్మాణ పనుల కారణంగా అనేక రైళ్లను చర్లపల్లి, కాచిగూడ, నాంపల్లి వంటి ఇతర స్టేషన్లకు మళ్లించడంతో ప్రయాణికులు తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు. ఏ రైలు ఎటు వెళ్తుందో సరైన సమాచారం లేకపోవడంతో వారు అయోమయానికి గురవుతున్నారు. ముఖ్యంగా చర్లపల్లికి చేరుకోవడానికి నానా అవస్థలు పడాల్సి వస్తోంది. కొన్ని ఎంఎంటీఎస్‌లు, ఆర్టీసీ బస్సులు నడుస్తున్నప్పటికీ.. సమయానికి అక్కడికి చేరుకోలేకపోతున్నామని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో చర్లపల్లి నుండి తిరిగి ఇళ్లకు చేరుకోవడం కూడా వారికి పెద్ద సమస్యగా మారింది.ఉప్పల్‌కు చెందిన ఒక ప్రయాణికుడు తిరుపతి వెళ్లడానికి రైలు టిక్కెట్లు బుక్ చేసుకున్నాడు. ముందుగా సికింద్రాబాద్ నుండి బయలుదేరాల్సిన రైలును చర్లపల్లికి మళ్లించారని అతనికి చివరి నిమిషంలో తెలిసింది. దీంతో ఉప్పల్ నుండి హబ్సిగూడకు చేరుకుని, అక్కడి నుండి చర్లపల్లికి వెళ్లడానికి ప్రయత్నిస్తే ఒక్క బస్సు కూడా అందుబాటులో లేదు. చేసేది లేక క్యాబ్ బుక్ చేసుకుంటే అది కూడా పలుమార్లు రద్దయింది. చివరకు ఒక ఆటోవాలా ఏకంగా రూ. 600 డిమాండ్ చేశాడు.సమయం మించిపోతుండటంతో వేరే దారి లేక అతను అడిగినంత డబ్బు ఇచ్చి చర్లపల్లి చేరుకున్నాడు. అక్కడితో ఆగలేదు అతని కష్టాలు. తిరుగు ప్రయాణానికి కూడా సరైన రవాణా సౌకర్యాలు లేకపోవడంతో అతను ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి వచ్చింది. దీనివల్ల అతనికి అదనంగా చాలా డబ్బు ఖర్చయ్యిందని అతను తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఇలాంటి అనుభవాలు ఇప్పుడు చాలా మంది ప్రయాణికులకు ఎదురవుతున్నాయి.సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ప్రతిరోజు సుమారు 250 జతల రైళ్లు రాకపోకలు సాగిస్తుంటాయి. అయితే.. జరుగుతున్న నిర్మాణ పనుల దృష్ట్యా ఇప్పటికే 6 జతల రైళ్లను శాశ్వతంగా చర్లపల్లి టెర్మినల్‌కు మళ్లించారు. మరో 26 జతల రైళ్లను తాత్కాలికంగా ఇతర స్టేషన్ల మీదుగా నడుపుతున్నారు. తాజాగా మళ్లించిన రైళ్లతో చర్లపల్లిలో ప్రయాణికుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. తిరుపతి – ఆదిలాబాద్, లింగంపల్లి – కాకినాడ టౌన్, కాజిపేట – హదాప్సర్, లింగంపల్లి – విశాఖపట్టణం, సంబల్‌పూర్ – నాందేడ్, విశాఖపట్టణం – నాందేడ్, నర్సాపూర్ – నాగర్‌సోల్, వాస్కోడిగామా – జస్‌దిహ్, మచిలీపట్నం – సాయినగర్ షిర్డీ, విశాఖపట్టణం – ఎల్‌టీటీ ముంబై వంటి ముఖ్యమైన రైళ్లను చర్లపల్లికి మళ్లించారు.

## కోట్లు వద్దు.. వ్యవసాయమే ముద్దు

**హైదరాబాద్, ఏప్రిల్ 19, పెన్ పవర్:** తెలంగాణ నేల ఇప్పుడు బంగారు పంట పండిస్తోంది. ఒకప్పుడు కష్టాల కడలిలో ఓలలాడిన రైతు నేడు తన భూమి విలువ చూసి సంబరపడుతున్నాడు. రాష్ట్రవ్యాప్తంగా భూముల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఒకప్పుడు లక్షల్లో పలికిన ఎకరం నేడు కోట్లలో మాట్లాడుతోంది. హైదరాబాద్ మహానగరంలో కోకాపేట, గచ్చిబౌలి వంటి ప్రాంతాల సంగతి చెప్పనక్కర్లేదు.. అక్కడ ఎకరం భూమి ఏకంగా 90 కోట్ల రూపాయలకు పైగా పలుకుతోంది. ఇక నగర శివారుల్లో సైతం రూ.50 కోట్లకు తక్కువ లేదు.ఇంతటి విలువైన భూముల్లో చాలా వరకు రైతులు వ్యవసాయం చేస్తూ ఉండటం నిజంగా విశేషం. కళ్ళెదుటే కోట్ల రూపాయలు కనబడుతున్నా.. తమ భూమిని అమ్ముకోవడానికి చాలా మంది రైతులు వెనుకాడుతున్నారు. తమ పంటకు సరైన మద్దతు ధర రాకపోయినా, పెట్టుబడి కోసం డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నా, కనీస అవసరాలు తీరని దుస్థితి ఎదురైనా.. తమ భూమిని మాత్రం వదులుకోవడానికి సిద్ధంగా లేరు. తరతరాలుగా వస్తున్న ఆ భూమి వారి గుండెల్లో ఒక జ్ఞాపకం, ఒక అనుబంధం. డబ్బుకు ఆ బంధాన్ని తెంచుకోవడానికి వారు ఎంత మాత్రం సిద్ధంగా లేరుహైదరాబాద్ నగరానికి సమీపంలోని హయత్ నగర్ దగ్గర కుంట్లూరు ప్రాంతంలో అయితే ఈ దృశ్యం మరింత స్పష్టంగా కనిపిస్తోంది. రహదారి పక్కనే ఉన్న భూములకు కోట్లలో ధర పలుకుతున్నా, అక్కడి రైతులు మాత్రం తమ పొలాలను అమ్ముకోవడానికి ఏ మాత్రం ఆసక్తి చూపడం లేదు. వారసత్వంగా వచ్చిన ఆ భూమిని వదులుకోలేక.. వ్యవసాయంపై ఉన్న మక్కువతో నేటికీ వరి పంటను సాగు చేస్తూ ఆ నేలను పచ్చదనంతో నింపుతున్నారు.కొంతమంది రైతులు తమ పొలాలను అమ్ముకున్నారు. అక్కడ ఇప్పుడు పెద్ద పెద్ద భవంతులు వెలిశాయి. ఒకవైపు సిమెంటు జంగిల్, మరోవైపు పచ్చని పంట పొలాలు కనువిందు చేస్తున్నాయి.. డబ్బు కళ్ల ముందు కనబడుతున్నా.. తమ భూమిని అమ్ముకోకుండా వ్యవసాయాన్ని నమ్ముకున్న ఆ రైతుల గురించి తెలుసుకున్న వారంతా వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నారు.వీళ్ళే నిజమైన రైతన్నలు. భూమి మీద ప్రేమంటే ఇదే' అంటూ వారిని కొనియాడుతున్నారు. నిజంగా.. ఆ రైతులు తీసుకున్న నిర్ణయం వెలకట్టలేనిది. డబ్బుతో కొనలేని అనుబంధాన్ని వారు నిలుపుకున్నారు. భూమిపై బంగారం పండకపోయినా.. నోటికి చేరే ముద్ద కోసం చేసే వ్యవసాయమే బంగారు పంటగా భావిస్తున్న ఆ రైతన్నలకు హ్యాట్సాప్ చెప్పాల్సిందే.

### భాగ్యనగరంలో భారీగా పెరిగిన కాస్ట్ ఆఫ్ లివింగ్

# కనీసం రూ.30 వేలు..

**హైదరాబాద్, ఏప్రిల్ 19, పెన్ పవర్:**
ప్రాథమిక విద్య పూర్తి అయిన తర్వాత ఉన్నత విద్యా కోసం చాలామంది విద్యార్థులు పట్టణాలకు లేదా నగరాలకు వెళుతూ ఉంటారు. పట్టణాల్లో చదువు పూర్తి చేసుకున్న వారు ఉపాధి కోసం నగరాలకు వెళుతూ ఉంటారు. తెలంగాణలో ఏ మూలనో ఉన్న వారు సైతం హైదరాబాదులో జీవించాలని కోరుకునే వారు ఎక్కువగానే ఉన్నారు. ఎందుకంటే హైదరాబాదులో ఏదో ఒక పని చేసుకుంటూ ఉపాధి పొందవచ్చని.. అలాగే డబ్బు బాగా సంపాదించవచ్చని అనుకుంటారు. అయితే ప్రస్తుత కాలంలో జీతాలతో పాటు.. ఖర్చులు కూడా బాగానే పెరుగుతున్నాయి. ముఖ్యంగా ఇంటి అద్దె విషయంలో తడిసి మోపెడ అవుతుందని ఇక్కడకి వలస వచ్చిన వారు చెబుతున్నారు. వచ్చే జీవితంలో సగం వరకు ఇంటి అద్దె చెల్లించడానికి సరిపోతుందని కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల ఇన్ఫో మెన్స్ ఆన్లైన్ మీడియా స్టార్ టాప్ ఇన్ఫర్మేషన్ ప్లాట్ ఫామ్ ఓ సర్వే నిర్వహించింది. హైదరాబాదులో లివింగ్ కాస్ట్ ఎలా ఉంది? అనే దానిపై రీసెర్చ్ చేసి వివరాలను బయటపెట్టింది. ఈ పరిశోధనలో భాగంగా మొత్తం దేశవ్యాప్తంగా 10 ప్రధాన నగరాలను ఎంచుకుంది. ఇందులో ముంబై రూము 35, 887 తో మొదటి స్థానంలో ఉండగా.. జైపూర్ 27,813 తో చివరి స్థానంలో నిలిచింది.

హైదరాబాదు ఆరవ స్థానంలో నిలిచింది.హైదరాబాదులో జీవించాలంటే నెలకు కనీసం 30 నుంచి 50 వేల వరకు ఖర్చు అవుతుందని ఈ సంస్థ తెలిపింది. ఇందులో ప్రధానంగా అద్దె ఇంటికి రూ.8, 000 చెల్లించాల్సిందే. ఇది కూడా సింగిల్ రూమ్ మాత్రమే. కాస్త ఫ్లెక్సిబుల్ రూమ్ కావాలంటే కనీసం రూపం 15 వేల వరకు అవుతుంది. ఇక కిరాణా ఖర్చులు, రవాణా ఖర్చులు, నిత్యవసరాలు, అదనపు ఖర్చులు కలిపి మొత్తం 31,000 అవుతుందని ఈ సంస్థ తెలిపింది. ఇక పిల్లల స్కూల్ ఫీజులు తోపాటు వైద్య ఖర్చులు అదనంగా భరించాల్సి వస్తుంది. ప్రస్తుతం సామాన్యులు వీటితోనే సతమతమవుతున్నారు. సినిమా లేదా ఇతర వ్యసనాలు ఉంటే మాత్రం ఈ ఖర్చుల్లో కొన్ని మాయం అవుతుంటాయి. ఎందుకంటే ఫ్యామిలీతో కలిసి సినిమాకు వెళ్లాలంటే కనీసం రూ.1500 వరకు అవుతుంది. సామాన్యులు నెలకు ఒక్కసారి సినిమాకు వెళ్లిన కనీసం రూ.2,000 వరకు చెల్లించాల్సిందే.ఇక పార్కులు లేదా ఫంక్షన్ల లాంటి కార్యక్రమాలకు మరింత ఖర్చు అయ్యే అవకాశం ఉంది. అయితే కొందరు వచ్చిన ఆదాయం సరిపోకపోవడంతో అదనంగా అప్పులు చేయాల్సి వస్తుంది. ఇలా బ్యాంకు నుంచి కూడా రుణాలు తీసుకొని జీవితాన్ని గడుపుతున్నారు. అయితే మిగతా ప్రదేశాల్లో కంటే హైదరాబాదులో అన్ని ధరలు పెరిగిపోయాయి. దీంతో సగటు మానవుడు ఇక్కడ జీవించాలంటే కనీసం రూ. 50వేల ఆదాయం వస్తూ ఉండాలి. కానీ చాలామందికి ఆ పరిస్థితి లేదు. ఒకవేళ అంత జీతం వచ్చినా అదనపు అనారోగ్యాలు వచ్చే అవకాశాలు ఉంటున్నాయి. అయితే ఖర్చులను తగ్గించుకొని ప్రయత్నం చేస్తేనే ఆదాయం సరిపోయే అవకాశం ఉంటుందని కొందరు నిపుణులు తెలుపుతున్నారు.

## ఉదయం వక్కపూత... సాయంత్రం కుండపూత

**హైదరాబాద్, ఏప్రిల్ 19, పెన్ పవర్:**
తెలంగాణ వాతావరణం చాలా వైవిధ్యంగా మారుతోంది. శుక్రవారం ఉదయం నుంచి సూర్యుడు నిప్పులు కురిపించాడు. సాయంత్రానికి వరుణుడు వచ్చి వడగళ్ల వానతో వాతావరణాన్ని చల్లబరిచాడు. హైదరాబాద్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం నగరాన్ని ముంచేసింది. చాలా ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. ఆఫీస్‌ల నుంచి వచ్చే టైం కావడంతో జనం ఇబ్బంది పడ్డారు. హైదరాబాద్‌లోని మాదాపూర్, జూబ్లిహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట, ఖైరతాబాద్, అమీర్‌పేట్, ఎస్ఆర్‌నగర్, ఫిలింనగర్, గచ్చిబౌలి, అత్తాపూర్, నార్సింగి, కోకాపేట్, కోఠి, నాంపల్లి, అబిడ్స్ ఎల్బీనగర్, దిల్‌సుఖ్‌నగర్, రాజేంద్రనగర్, అంబర్‌పేట్, ఉప్పల్, సికింద్రాబాద్, కాచిగూడ, నారాయణగూడ, చిక్కడపల్లి, హయత్‌నగర్ వర్షం కుమ్మేసింది. దాదాపు హైదరాబాద్ వ్యాప్తంగా అరగంటపాటు వర్షం కురిసింది. ఈ వర్షంతో మహానగరం అతలాకుతలమైపోయింది. ఉరుములు మెరుపులు, ఈదురుగాల్నులతో కూడిన వర్షం వణికించింది. బస్సులు, కార్లు, వాహనాలు ఎక్కడివక్కడే ఆగిపోయాయి. దీంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. పలు ప్రాంతాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయాయి. చెట్లు పడటంతో మరికొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. లోతట్టు ప్రాంతాల్లో భారీగా నీరు చేరింది. వర్షం జోరుగా పడటంతో అధికారులు చేపట్టే సహాయక చర్యలకు కూడా త్వరగా పూర్తి కాలేదు. వర్షం తగ్గిన తర్వాత పనులు పూర్తి చేశారు. హైదరాబాద్‌లోనే కాకుండా తెలంగాణలో చాలా జిల్లాల్లో జోరువానలు కురిశాయి. సిద్దిపేట, ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, నాగర్ కర్నూల్ జిల్లాల్లో వడగళ్లవాన ప్రజలను భయపెట్టింది. ఈ అకాల వర్షం రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తోంది. గత నెల రోజు నుంచి రోజూ ఏదో ప్రాంతంలో కురుస్తున్న వడగళ్ల వాన పంటలకు నష్టాన్ని కలిగిస్తోంది. మహారాష్ట్ర నుంచి అంతర్గత కర్ణాటక, రాయలసీయ, తమిళనాడు మీదుగా గల్ఫ్ మన్నార్ వరకు ఏర్పడిన ద్రోణి ఈ వాతావరణానికి కారణమవుతోంది. మరో మూడు రోజులు తెలంగాణలో ఇలాంటి పరిస్థితే ఉంటుంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎండులు తారెత్తిస్తాయి. సాయంత్రానికి ఉరుములు మెరుపులు, పిడుగులు, వడగళ్ల వాన దంచి కొట్టబోతోంది. అందుకే మూడు రోజుల పాటు పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ అలర్ట్ జారీ చేసింది. ఆదివారం ఉదయం వరకు ఆరెంజ్ అలర్ట్ జారీ అయిన జిల్లాలు: నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్ నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. సోమవారం ఉదయం వరకు ఆరెంజ్ అలర్ట్ జారీ అయిన జిల్లాలు: రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాలలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.



## కొండా సురేఖ వరుస వివాదాలు

**వరంగల్, ఏప్రిల్ 19, పెన్ పవర్:** కొండా సురేఖ.. మంత్రి శ్రీధర్ బాబుతో మాట్లాడే వీడియో వైరల్ అవుతోంది. సెక్రటేరియట్‌లో దేవాదాయశాఖ మంత్రి కొండాసురేఖ పేషీలో సరస్వతి నది పుష్కరాలకు సంబంధించిన యాప్, వెబ్‌సైట్‌ని లాంచ్ చేశారు. దానికి సంబంధించిన ప్రెస్‌మీట్ ముగిశాక.. ఐటీ మంత్రి శ్రీధర్ బాబుతో ఆవిడ జరిపిన సంభాషణ.. హాట్ టాపిక్‌గా మారింది.మంత్రి మాట్లాడిన అంశంపైనే ఇప్పుడు వివాదమంతా. తన బంధువు బిడ్డ కోసం.. ఓ ఉద్యోగం ఉంటే చూడాలంటూ.. కొండా సురేఖ మాట్లాడిన వ్యాఖ్యలు విమర్శలకు దారితీశాయ్. ఈ పైరవీ సీన్ అంతా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సహచర మంత్రి.. ఉద్యోగం చూడాలని కోరడం, సరే చేద్దాం.. ఇప్పిస్తానంటూ ఆ మంత్రి కూడా బదులివ్వడంపై.. సోషల్ మీడియాలో డిబేట్ మొదలైంది.తన అన్నయ్య మనవడు ఏరోనాటికల్ ఇంజనీరింగ్ పూర్తి చేశాడని.. ఏదైనా ఉద్యోగం కోసం సిఫారసు చేయాలని కొండా సురేఖ.. తన సహచర మంత్రి శ్రీధర్ బాబుని కోరారు. ఆయన కూడా సరే అంటూ హామీ ఇవ్వడం క్షణాల్లో జరిగిపోయాయ్. ఇదంతా క్యాజువల్‌గా జరిగి ఉంటే ఎలాంటి వివాదం లేదు. ఇష్యూ ఇద్దరు మంత్రుల మధ్యలోనే ఉండిపోయేది. బయటకు తెలియకపోయేది. కానీ.. ఈ సీన్ అంతా అక్కడే ఉన్న కెమెరాల్లో రికార్డ్ అవడం, ఆ క్లిప్ బయటకు రావడం, సోషల్ మీడియాలో వైరల్ అవడంతో.. వివాదంగా మారింది.ప్రెస్‌మీట్ అవగానే.. మంత్రులు మాట్లాడుకున్నారు. అక్కడ కెమెరాలున్నాయనే కనీస అవగాహన కూడా లేకుండా.. మంత్రి తన బంధువులకు ఉద్యోగం కావాలి.. అందుకు మీ రికమండేషన్ కావాలని అడగడంపై.. సోషల్ మీడియా యూజర్లంతా విమర్శలు గుప్పిస్తున్న పరిస్థితి నెలకొంది. తమకు కూడా ఉద్యోగాలు కావాలని, మంత్రులు సిఫారసు చేయాలని కామెంట్స్ చేస్తున్నారట. ఈ వ్యవహారం కాస్తా.. కాంగ్రెస్ పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ తీవ్ర చర్చకు దారితీసిందట.ఆ మధ్య.. మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాలతో పాటు తెలుగు చలనచిత్ర పరిశ్రమలోనే తీవ్ర దుమారం రేపాయ్. ఆవిడ చేసిన వ్యాఖ్యల్ని.. రాజకీయ నాయకులతో పాటు సినీ ప్రముఖులంతా ముక్తకంఠంతో ఖండించిన పరిస్థితి. ఈ క్రమంలో.. కొండా సురేఖ వ్యాఖ్యలపై అధిష్టానం ఆగ్రహం వ్యక్తం చేయడం, వివరణ అడగడం కూడా జరిగింది. అప్పుడే.. ఆవిడను మంత్రి పదవి నుంచి తప్పిస్తారనే ఊహాగానాలు వినిపించాయ్. చివరకు.. కొండా సురేఖ తన వ్యాఖ్యల్లో తప్పుంటే వెనక్కి తీసుకుంటున్నానని ప్రకటన చేశారు. ఇంకా.. ఈ వ్యవహారం కోర్టులో నలుగుతూనే ఉంది.

ఈ ఇష్యూ.. కొండా సురేఖకు తలనొప్పిగా మారిందనేది విశ్లేషకుల మాట. అయితే.. ఇదే సమయంలో మంత్రిగారి వ్యవహారం వివాదాస్పదంగా మారడం ఇప్పుడు కొత్తేమీ కాదనే చర్చ కూడా పార్టీలో సాగుతోంది. గతంలో ఆవిడ మాట్లాడిన ఆడియోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయ్. మనవడి పుట్టినరోజు సందర్భంగా.. ఎవరెక్కువ డ్యాన్స్ చేస్తే వాళ్లకు తాగినంత మద్యం అంటూ చెప్పిన సెల్ఫీ వీడియో కాల్ కూడా వైరల్ అయింది. మొత్తంగా.. మంత్రి కొండా సురేఖ ఏం మాట్లాడినా.. అది వైరల్ అవడం పరిపాటిగా మారుతోందనే చర్చ పార్టీలో నడుస్తోందట.ఆమె వ్యవహారశైలి పదే పదే సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారుతుండటంతో.. కొండా సురేఖ గ్రాఫ్ కూడా పడిపోతోందనే చర్చ సాగుతోంది. ఆవిడ పనితీరు కూడా బాగాలేదనే విమర్శలు వినిపిస్తున్నాయట. ఇప్పటికే.. పలుమార్లు సోషల్ మీడియాలో ట్రోలింగ్‌కు గురైన మంత్రి కొండా సురేఖ.. ఇకపై కొంత సంయమనంతో వ్యవహరిస్తే బాగుటుందనే చర్చ కాంగ్రెస్ వర్గాల్లో సాగుతోంది.



## యాదాద్రి జిల్లా లో రైతుల కష్టాలు

### అకాల వర్షాల బీభత్సం

### - తడిసిన ధాన్యం, తల్లడిల్లుతున్న రైతులు

**యాదాద్రి పెన్ పవర్:** యాదాద్రి జిల్లాలో అకాల వర్షాలు అన్నదాతలను కన్నీరు పెట్టిస్తున్నాయి. చౌటుప్పల్ మార్కెట్ యార్డులో రైతులు కళ్లముందు తమ ధాన్యం తడిసి ముద్దవుతుంటే నిస్సహాయంగా చూస్తున్నారు. భారీ ఉరుములు, మెరుపులతో కూడిన ఈదురుగాలులతో ఒక్కసారిగా విరుచుకుపడిన వర్షం వారి ఆశలను నీరుగార్చింది.

అష్ట కష్టాలు పడి పండించిన పంటను అమ్ముకుందామనుకున్న సమయంలో ఈ అకాల వర్షాలు రైతులను తీవ్రంగా నష్టపరుస్తున్నాయి. ఐకేపీ, పీఏసిఎస్ సెంటర్ లు,మార్కెట్ యార్డులో ఆరబోసిన ధాన్యం కుప్పలపై కప్పిన పట్టాలు బలమైన గాలులకు ఎగిరిపోయాయి. దీంతో ధాన్యం పూర్తిగా తడిసిపోయింది.

అకాల వర్షాలతో నష్టపోయిన రైతులు తమను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి తమకు నష్టం వాటిల్లకుండా చూడాలని వారు డిమాండ్ చేస్తున్నారు

17 శాతం తేమ ఉండేలా వారం రోజుల నుండి కష్టపడి ఎండ పెడితే అకాల వర్షం రైతులను నిండా ముంచింది.. ఈదురు గాలులు,ఉరుములు మెరుపులు లతో వర్షం బీబత్సం సృష్టిస్తుంది..ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో లైట్లు లేక, గాలికి పట్టాలు కొట్టుకు పోయి, కారు చీకట్లో పాములు, తేల్లు వర్షపు నీటిలో కొట్టుకు ని ధాన్యం రాసుల్లోకి వస్తున్నా తడిసిన ధాన్యం కల్లా ల లో మహిళా రైతులు సహితం తడిసిన బట్టలతో ప్రాణాలు అరి చేతిలో పెట్టికుని తమ ధాన్యం తడిసి పోతుందనే బాధతోనే ఐకేపి, పిఎసి ఎస్ కేంద్రాల్లోనే బిక్కు బిక్కుమనుకుంటూ అక్కడే ఉన్నారు.. ఎవరికి చెప్పుకోవాలో కుడా తెలియడం లేదంటూ మనో వేదన పడుతున్నారు....

## వర్షంతో తడిసి ముద్దయిన ధాన్యం కొనుగోళ్లు కేంద్రాలు

### అందోళనలు రైతులు

**సిద్దిపేట: పెన్ పవర్:**సిద్ధిపేట జిల్లా చేర్యాల, కొమురవెల్లి మండలల్లోని పలు గ్రామాల్లో కురిసిన అకాల వర్షానికి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పూర్తిగా తడిసిముద్దవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.కొనుగోలు కేంద్రాల్లో అధికారులు ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభించకపోవడంతో అకాల వర్షానికి ఆరబోసిన ధాన్యం వర్షానికి తడిసి కొట్టుకుపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..గన్ని సంచులు,టార్ఫిన్ కవర్లు అందుబాటులో లేకపోవడంతో అద్దెకు తెచ్చుకున్నామని రైతులు తెలిపారు.. మరో రెండు రోజుల్లో ధాన్యం కొనుగోలు అవుతున్నదన్న తరుణంలో అకాల వర్షం కురిసి నష్టం వాటిల్లిందని రైతులు వాపోయార.. అలాగే కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వన్ని కోరుతున్నారు..

## కోరుట్లలో గాలి వాన బీభత్సం

### నేలకొరిగిన పంటల

### రాలిపోయిన మామిడికాయలు

### పలు చోట్ల తెగిపడిన విద్యుత్ తీగలు

**జగిత్యాల పెన్ పవర్:** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గంలో గాలివాన భీభత్సం సృష్టించింది. గాలితో భారీ వర్షం కురియడంతో చెట్లు, కరెంటు స్తంభాలు నేలకొరగాయి. పంటలు దెబ్బతిన్నాయి. మెట్ పల్లి, ఇబ్రహీంపట్నం మండలాల్లో నష్టం ఎక్కువగా వాటిల్లింది. వరి, నువ్వుల పంట నేలకొరిగింది. మామిడికాయలు రాలిపోయాయి. ఇబ్రహీంపట్నం మండలం గోదూర్ శివారులో రోడ్డుపై విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో తృటిలో పెను ప్రమాదం తప్పింది. విద్యుత్ స్తంభాలు నేలకొరగడంతో పవర్ సప్లై నిలిచిపోయింది. మెట్ పల్లి లో పలు ప్రాంతాల్లో విద్యుత్ స్థంభాలు పడిపోయాయి. విద్యుత్ సప్లై నిలిచిపోయింది. భారీ వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. చేతికందే దశలో ఉన్న పంటలు దెబ్బ తినడంతో అన్నదాతలు ఆవేదనతో ఆందోళన చెందుతున్నారు

## కేంద్రంలో కీలక పరిణమాలు...

## ఏం జరుగుతోంది

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 19, పెన్ పవర్:** ఢిల్లీ రాజకీయాలు అసక్తి రేకెత్తిస్తున్నాయి. అతి త్వరలోనే కేంద్రంలో కీలక పరిణామాల ఉండబోతున్నాయనే సంకేతాలు కనిపిస్తున్నాయి. చట్టాల ఆమోదం విషయంలో రాష్ట్రపతికి సుప్రీంకోర్టు కాల పరిమితి విధించిన అంశంతో పాటు కేంద్ర కేబినెట్ పునర్ వ్యవస్థీకరణ, బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన, భారతీయ జనతా పార్టీకి కొత్త అధ్యక్షుడి ఎన్నిక, పార్టీలో సంస్థాగత మార్పులు సహా పలు కీలక అంశాలపై బీజేపీ ప్రత్యేక దృష్టి పెట్టినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.తోడు కేబినెట్ భేటీ జరగకపోవడం, ప్రధానిని రాష్ట్రపతిని కలవడం, బీజేపీ, కేంద్ర ప్రభుత్వ ముఖ్యుల వరుస సమావేశాల నేపథ్యంలో ఏదో జరగబోతుంది అంటూ రాజకీయంగా పెద్ద ఎత్తున ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఊహాగానాలకు మరింత ఊతమిచ్చేలా కేబినెట్ జరగకపోగా వచ్చేవారం కూడా కేంద్ర కేబినెట్ భేటీ సమావేశం జరగడం లేదని తెలుస్తోంది. కేంద్రంలోని బీజేపీ అగ్ర నేతలు ప్రధానమంత్రి నరంద మోడీ, అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా, బిఎల్ సంతోష్ ఉమ్మడిగా విడివిడిగా సమావేశాలు నిర్వహిస్తున్నారు.రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు ప్రధాని మోదీ. ప్రస్తుతం బీజేపీ జాతీయ అధ్యక్షుడు ఎన్నిక, సంస్థాగతంగా పార్టీలో మార్పులపై దృష్టి సారించిన అధిష్టానం కేబినెట్ పునర్వ్యవస్థీకరణపై కూడా ఆలోచన చేస్తున్నట్లు పార్టీలో చర్చ జరుగుతుంది. కేబినెట్, పార్టీ వ్యవస్థాగత పునర్ వ్యవస్థీకరణలో భాగంగా కొందరు యువ నేతలకు కీలక బాధ్యతలు అప్పజెప్పవచ్చంటూ బీజేపీ వర్గాల్లో చర్చలు జరుగుతున్నాయి. రానున్న బీహార్, పశ్చమ బెంగాల్, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఆయా రాష్ట్రాల నేతలకు కేంద్ర కేబినెట్‌లో చోటు కల్పించే అవకాశం వుందని భావిస్తున్నారు. ఇంతకాలం తమిళనాడు బీజేపీ అధ్యక్షుడిగా పనిచేసిన అన్నామలైను కేంద్ర కేబినెట్‌లోకి తీసుకుంటారని ఇప్పటికే విస్తృతంగా ప్రచారం జరుగుతుంది.బీజేపీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా వచ్చే వారం నూతన బీజేపీ జాతీయ అధ్యక్ష ప్రకటన ఉండే అవకాశం ఉంది. ఇప్పటివరకు 14 రాష్ట్రాలకు బీజేపీ రాష్ట్రశాఖ అధ్యక్షుల ప్రకటన పూర్తయింది. జాతీయ అధ్యక్షుడి ఎంపికకు ముందే కనీసం మరో ఐదు లేదా ఆరు రాష్ట్రాల అధ్యక్షులను ప్రకటించే అవకాశం ఉంది. పార్టీ అధ్యక్షులను నియమించాల్సిన రాష్ట్రాల్లో మధ్య ప్రదేశ్, గుజరాత్, ఉత్తర ప్రదేశ్, కర్నాటక, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర, హర్యానా, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణా సహా పలు రాష్ట్రాలున్నాయి. పార్టీ బలోపేతంలో భాగంగా బీజేప జాతీయ ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులుగా యువ నాయకత్వాన్ని ప్రోత్సహించే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది.మరోవైపు పశ్చిమ బెంగాల్ ముర్షిదాబాద్ లో హింస కారణంగా రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన దిశగా కేంద్రం అడుగులు అవకాశం అంటూ పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుంది..దీనితో పాటు రాష్ట్రాల అసెంబ్లీలు ఆమోదించి, పంపించిన బిల్లులు విషయంలో గవర్నర్లు, రాష్ట్రపతి ఆమోదం తెలిపే విషయంలో ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో తదుపరి ఏ విధంగా ముందుకు వెళ్ళాలన్న దానిపైనా కేంద్ర ప్రభుత్వ, బీజేపీ ముఖ్యులు చర్చిస్తున్నట్లు సమాచారం.!

# లిక్కర్ లెక్కలు తేల్చేస్తామంటున్న సర్కార్

# కసిరెడ్డి... క్రిమినల్ అంటున్న విజయసాయి

**విజయవాడ, ఏప్రిల్ 19, పెన్ పవర్:** ఏపీలో గత వైసీపీ సర్కార్ హయాంలో జరిగిన లిక్కర్ స్కాంపై కూటమి ప్రభుత్వం దానికి సంబంధించిన యాక్షన్ ప్లాన్ ను స్పీడప్ చేస్తోంది. ఈ స్కాంలో ఎవరున్నా..ఎంతమంది ఉన్నా వారందరిని బయటకు లాగేందుకు ఇప్పటికే ఏర్పాటైన సిట్ విచారణను స్పీడప్ చేసింది. అందులో భాగంగానే సిట్ విచారణకు హాజరు కావాలంటూ వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి ఇప్పటికే సిట్ నోటీసులు జారీ చేసింది.మద్యం కుంభకోణంలో శుక్రవారం విచారణకు రావాల్సిందిగా ఏపీ సిట్ నోటీసులు జారీ చేయడంతో మిథున్ రెడ్డి వెంటనే హైకోర్టును ఆశ్రయించారు. విచారణ సందర్భంగా న్యాయవాదిని అనుమతించాలని, వీడియో రికార్డింగ్ చేసేలా ఆదేశించాలని పిటిషన్‌లో కోరారు. మిథున్ రెడ్డి పిటిషన్‌పై హైకోర్టు విచారించింది.అంతకు ముందు కూడా ఇదే కేసులో తనను అరెస్ట్ చేసే అవకాశం ఉందని, తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని ఎంపీ హైకోర్టును ఆశ్రయించారు. అయితే దీన్ని హైకోర్టు కొట్టివేసింది. ఆ తర్వాత ఎంపీ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. దీంతో మిథున్ రెడ్డిని అరెస్ట్ చేయవద్దంటూ సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేయడంతో పాటు విచారణకు సహకరించాలని ఎంపీని ఆదేశించింది.మరోవైపు ఈ కేసులో మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి కర్త, కర్మ, క్రియ కసిరెడ్డే అంటూ కొద్దిరోజుల క్రితం మీడియా ముందే సాయిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.లిక్కర్ స్కాంలో తనకు తెలిసిన వివరాలు చెప్పేందుకు సిద్ధంగా ఉన్నట్లు సాయిరెడ్డి చెప్పడంతో సిట్ విచారణలో ఎలాంటి విషయాలు బయటపెడతారన్న ఉత్కంఠ ఉంది. సాయిరెడ్డిని విచారించేందుకు సిట్ సిద్దంగా ఉన్నా%ౌ%గురువారం హాజరుకాలేదు. మరోసారి వస్తానని చెప్పిన విజయసాయిరెడ్డి ఎప్పుడొస్తారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఎందుకంటే సాక్షిగా విజయసాయి చెప్పే అంశాలు మద్యం కుంభకోణం కేసులో కీలకం అవుతాయని సిట్ అధికారులు భావిస్తున్నారట..వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో వేల కోట్ల రూపాయలు అక్రమంగా దోచుకున్నారని ఇప్పటికే నిర్ధారణ అయిందని ఓ టాక్ నడుస్తోంది. దీనిపై విచారణ జరిపిన సిట్..పలు కీలక ఆధారాలను కూడా సేకరించింది. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారం మొత్తానికి కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి సూత్రధారి అని, ఆయన కనుసన్నల్లోనే మద్యం కుంభకోణం నడిచిందని సిట్ ఓ నిర్ణారణకు వచ్చిందట. ఇప్పటికే మూడు సార్లు విచారణకు రావాల్సిందిగా కసిరెడ్డికి సిట్ నోటీసులు జారీ చేసినా మూడు సార్లు కూడా విచారణకు డుమ్మా కొట్టారు.అంతేకాకుండా కసిరెడ్డి ఫోన్లు కూడా స్విచ్ఆఫ్ చేయడంతో ఆయన కుటుంబసభ్యులను కలిసి నోటీసులు ఇచ్చారు. అలాగే కసిరెడ్డి తండ్రికి కూడా సిట్ నోటీసులు జారీ చేసింది. గత ఐదేళ్లలో మద్యం ద్వారానే కసిరెడ్డి అక్రమంగా ఆస్తులను సంపాదించారని సిట్ ఇప్పటికే గుర్తించిందట. ఆ డబ్బు ద్వారానే అనేక సంస్థల్లో పెట్టుబడులు పెట్టారని, సినిమా కూడా తీశారని సిట్ అధికారులు చెప్తున్నారు. దీంతో ఈ కేసులో మరింత లోతుగా విచారించేందుకు సిట్ రెడీ అవుతోంది. లిక్కర్ స్కాంలో ఉన్న పాత్రధారులు, సూత్రధారులు ఎవరనేది త్వరలోనే బయటపడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.


**కసిరెడ్డి క్రిమినల్**

రాజ్ కసిరెడ్డి తెలివైన క్రిమినల్ అని విజయసాయిరెడ్డి ఆరోపించారు.రాజ్ కసిరెడ్డిపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన తెలివైన క్రిమినల్ అని.. ఆయన తనను మోసం చేశారన్నారు. తాను రాజ్ కసిరెడ్డికి అరబిందో నుంచి వంద కోట్ల రూపాయలు అప్పుగా ఇప్పించానన్నారు. రాజ్ కసిరెడ్డి మూడు కంపెనీలు పెట్టి లిక్కర్ తయారు చేశారన్న విషయం తనకు తెలియదు కానీ.. అందులో రెండు కంపెనీలకు మాత్రం వంద కోట్లు ఇప్పించానన్నారు. పన్నెండు శాతం వడ్డీకి చెల్లింపులు జరిగేలా ఈ అప్పు ఇప్పిచాననిచెప్పారు. రాజ్ కసిరెడ్డిని తనకు పార్టీ నేతలే ప్రచారం చేశారని.. ఆయనను తాను ప్రోత్సహించి తప్పు చేశానన్నారు. లిక్కర్ పాలసీకి సంబంధించి తన ఇంట్లో రెండు సమావేశాలు జరిగాయని.. విజయసాయిరెడ్డి సీఐడీ అధికారుల ఎదుట అంగీకరించారు. ఆ సమావేశాల్లో రాజ్ కసిరెడ్డి, మిథున్ రెడ్డి కూడా పాల్గొన్నారని తెలిపారు. అయితే లిక్కర్ విక్రయాల అంశంలో తాను ఎప్పుడూ జోక్యం చేసుకోలేదన్నారు. దుర్మార్గమైన రాజ్ కసిరెడ్డి చేతిలో మోసపోయానని బాధపడుతున్నాన్నారు. రాజ్ కసిరెడ్డి వసూలు చేసినవి ఎవరికి వెళ్లాయో తనకు తెలియదన్నారు.

రాజ్ కసిరెడ్డి మాత్రమే అన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పగలరని విజయసాయిరెడ్డి చెప్పుకొచ్చారు.లిక్కర్ స్కాంలో బిగ్ బాస్ ఉన్నాడో లేడో తనకు తెలియదన్నారు. విచారణలో అధికారులు లంచాల గురించి అడిగారని.. తనకు తెలియదని చెప్పానని తెలిపారు. రెండు కంపెనీలకు సిఫారసు చేశానని చెప్పానని.. ఒకరికి రూ.60 కోట్లు, మరొకరికి రూ.40 కోట్లు ఇచ్చారని చెప్పానని వెల్లడించారు. రుణం మాత్రమే ఇప్పించానని.. నిధుల వినియోగం గురించి తెలియదని చెప్పానని పేర్కొన్నారు. సిట్ అధికారులు తనను అడిగిన ప్రశ్నలన్నింటికీ సమాధానం చెప్పానన్నారు. మరో సారి పిలిచినా వస్తానన్నారు. మరోసారి ఆయన జగన్ కోటరీపై విరుచుకుపడ్డారు. తాను నెంబర్ టు స్థానంలో ఉండేవాడినని.. తర్వాత రెండు వేల స్థానానికి పడిపోయానన్నారు. పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తనది రెండో స్థానమని అధికారంలోకి వచ్చాక ఆ స్థానం మిథ్య అని తేలిందని నిరాశ వ్యక్తం చేశారు. పార్టీ అధికారంలో లేనప్పుడు అన్నీ తానే చూసుకున్నానన్నారు. తాను వెన్నుపోటుదారుడినని జగన్‌కు చెప్పారన్నారు. కోటరీ వల్లే తాను పార్టీని వీడానని చెప్పుకొచ్చారు. తాను వేల కోట్లు దోచుకున్నానని జగన్ కు చెప్పారని మండిపడ్డారు. వైసీపీకి చెందిన మీడియాలో తనపై వస్తున్న వార్తలపైనా విజయసాయిరెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. సాక్షి పత్రికను తానే పెట్టించానని ఇప్పుడు ఆ పత్రికలో తనపై దుష్ప్రచారం చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను బీజేపీ తరపున రాజ్యసభ స్థానం అడగలేదన్నారు. రాజకీయాల్లో లేనని.. ప్రజలు కోరుకుంటే రాజకీయాల్లోకి వస్తానని వ్యాఖ్యానించారు. ఎంపీ పదవి కావాలని తాను ఎవర్నీ అడగలేదని స్పష్టం చేశారు.

# ఏపీకి గేమ్ ఛేంజర్ ప్రాజెక్ట్...

**విజయవాడ, ఏప్రిల్ 19, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరో భారీ ప్రాజెక్టు వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే గ్రీన్ ఎనర్జీ రంగంలో ఏపీకి కొన్ని కీలక పెట్టుబడులు వచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మరో భారీ ప్రాజెక్టు కూడా ఏపీకి వస్తుందనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మైనింగ్ సంస్థ అయిన రియో టింటో.. గురువారం భారత్‌కు చెందిన ఏఎంజీ మెటల్స్ అండ్ మెటీరియల్స్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. మన దేశంలో లోకార్బన్ అల్యూమినియం ప్రాజెక్టు ఏర్పాటు కోసం ఈ ఎంవోయూ జరిగినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఏఎంజీ మెటల్స్ అండ్ మెటీరియల్స్ సంస్థను రెండు సంస్థలు ప్రమోట్ చేస్తున్నాయి. గ్రీన్‌కో, ఏఎం గ్రీన్ కలిసి దీనిని ఏర్పాటు చేశాయి.మరోవైపు అల్యూమినియం ప్లాంట్ ఏర్పాటు ద్వారా పదేళ్ల తర్వాత రియో టింటో భారతదేశంలోకి మళ్లీ అడుగుపెట్టనున్నట్లు వార్తలు వస్తున్నాయి.



ప్రతిపాదిత అల్యూమినియం ప్లాంట్ ద్వారా ఏడాదికి ఒక మిలియన్ టన్నుల ప్రైమరీ అల్యూమినియం, 2 మిలియన్ టన్నుల అల్యూమినా ఉత్పత్తి చేయాలని భావిస్తున్నారు. ఈ రెండూ గాలి, సౌర శక్తి వంటి పునరుత్పాదక ఇంధన వనరుల ద్వారా శక్తిని పొందుతాయి. ఈ ప్రాజెక్టు తొలి దశలో 5 లక్షల టన్నుల ఉత్పత్తి సామర్థ్యం ఉన్న ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలిస్తున్నారు. అయితే ఆంధ్రప్రదేశ్‌లోని ఓ పోర్టు సమీపంలోని ప్రాంతంపైనా ఫోకస్ పెట్టినట్లుగా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ద

ఈ ప్రాజెక్టు కోసం 42 వేల నుంచి 58 వేల కోట్ల వరకూ పెట్టుబడి పెట్టొచ్చని వార్తలు వస్తున్నాయి.మరోవైపు అల్యూమినియానికి అంతర్జాతీయంగా డిమాండ్ ఉంది. తేలికగా ఉండటం, రీసైక్లింగ్ చేయడానికి అనువుగా ఉండటంతో ప్రపంచవ్యాప్తంగా మార్కెట్ ఉంది. ముఖ్యంగా ఆటో, నిర్మాణ రంగంలో అల్యూమినియానికి ఎక్కువ డిమాండ్ ఉంది. మరోవైపు అల్యూమినియం ఉత్పత్తిలో మనదేశం రెండో స్థానంలో ఉంది. ఇక ఏపీకి సంబంధించి గ్రీన్ హైడ్రోజన్ రంగంలో కీలక ప్రాజెక్టులు వస్తున్నాయి. అనకాపల్లి జిల్లాలో ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టుకు ప్రధాని మోదీ శంకుస్థాపన కూడా చేసిన సంగతి తెలిసిందే. అలాగే బీపీసీఎల్ రిఫైనరీ ప్రాజెక్టు, ఆర్సెలార్ - మిట్టల్ వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రానున్నాయి.

# ఎస్సీ వర్గీకరణ... వైసీపికి కూటమి దెబ్బ



**విజయవాడ, ఏప్రిల్ 19 పెన్ పవర్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా చాలా వర్గాలు నిలుస్తూ వచ్చాయి. ముఖ్యంగా ఎస్సీ, ముస్లిం మైనారిటీ వర్గాలు అండగా నిలిచేవి. ఆపై రెడ్డి సామాజిక వర్గం బలంగా నిలవడంతోనే ఇన్ని రోజులు ఆ పార్టీ తట్టుకొని నిలబడుతూ వచ్చింది. అయితే మొన్నటి ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి దారుణంగా ఓడిపోయారు. కేవలం 11 స్థానాలకు మాత్రమే పరిమితం అయ్యారు. అయితే ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గాల్లో బలమైన ఉనికి చాటుకుంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. గెలిచిన 11 మంది ఎమ్మెల్యేల్లో.. సగానికి పైగా రిజర్వుడు నియోజకవర్గం నుంచి గెలిచిన వారే. తద్వారా ఎస్సీ సామాజిక వర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఇప్పటికీ ఆదరణ చెక్కుచెదరలేదని అర్థమైంది. అయితే ఇకనుంచి ఆ పరిస్థితి ఉంటుందా అంటే అనుమానమే అంటున్నారు విశ్లేషకులు. ఎస్సీ వర్గీకరణ జరగనుండడంతో.. చాలా ఉప కులాలకు లాభం జరగనుంది. అదే జరిగితే మెజారిటీ ఎస్సీలు టిడిపి కూటమి వైపు రావడం ఖాయం. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గండిపడడం ఖాయమని తెలుస్తోంది.ఎస్సీల్లోమాలలు, మాదిగలు ప్రముఖ పాత్ర పోషిస్తూ వస్తున్నారు. జనాభాపరంగా ఈ రెండు సామాజిక వర్గాలు అధికం. కానీ ఎస్సీల్లో 59 ఉపకులాలు ఉన్నాయన్న విషయం ఎవరికీ తెలియదు. ఆది నుంచి ఎస్సీలు కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా నిలుస్తూ వచ్చారు. తెలుగుదేశం ప్రభంజనంలో సైతం ఎస్సీలు ప్రభావం ఉన్న నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తూ వచ్చింది. అయితే 1999లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఈ విషయంలో ఒక వ్యూహం రూపొందించారు. అప్పటికే మాల సామాజిక వర్గం తెలుగుదేశం పార్టీకి వ్యతిరేకం. కానీ తెలంగాణలో మాదిగలు అధికం. వారిని రాజకీయంగా ప్రోత్సహించాలని భావించారు చంద్రబాబు. అదే సమయంలో మంద కృష్ణ మాదిగ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఏర్పాటు చేశారు. ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆ సమయంలోనే ఎస్సీ వర్గీకరణకు జై కొట్టారు చంద్రబాబు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణకు శ్రీకారం చుట్టారు. దీంతో ఎస్సీల్లో స్పష్టమైన చీలిక కనిపించింది. తెలంగాణలో మాదిగలు టిడిపి వైపు వచ్చారు. అటు తరువాత రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ రద్దయింది. దశాబ్దాలుగా న్యాయపోరాటం జరిగింది. చివరకు సుప్రీంకోర్టు ఆదేశాలతో ఎస్సీ వర్గీకరణకు శ్రీకారం చుట్టారు చంద్రబాబు. ఏపీలో కాంగ్రెస్ కుదేలయింది. ఆ స్థానంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వచ్చింది. దీంతో ఎస్సీలు ఎక్కువగా ఆ పార్టీ వైపు మొగ్గు చూపారు. అయితే ఇప్పుడు ఎస్సీ వర్గీకరణ పుణ్యమా అని.. చాలా ఉప కులాలు టిడిపి కూటమి వైపు వచ్చే అవకాశం ఉంది. త్వరలో డీఎస్సీ నియామక ప్రక్రియ జరగనుంది. అందులో కూడా ఎస్సీ వర్గీకరణను అనుసరించి రిజర్వేషన్లు అమలు చేయనున్నారు. అందులో 59 ఉప కులాలు సమానంగా లబ్ధి పొందనున్నాయి. అదే జరిగితే దశాబ్దాలుగా తమకు జరిగిన అన్యాయాన్ని వారు గుర్తించే అవకాశం ఉంది. ఎస్సీ వర్గీకరణ చేసిన చంద్రబాబు ప్రభుత్వాన్ని గుర్తించుకునే అవకాశం ఉంది. ఒక విధంగా చెప్పాలంటే ఎస్సీ వర్గీకరణ అనేది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పెద్ద దెబ్బ అని చెప్పవచ్చు.ఏపీలో మాలల సంఖ్య అధికం. ఆ సామాజిక వర్గ

జనాభా కూడా అధికం. వారంతా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైపు ఎక్కువగా ఉన్నారు. కానీ అదే సమయంలో 59 ఉపకులాల సంఖ్య కూడా అధికమే. రాష్ట్రంలో పార్టీల గెలుపోవటములను వారు శాసించగలరు. అందుకే చంద్రబాబు ఎస్సీల్లో చీలిక తెచ్చి రాజకీయంగా లబ్ధి పొందాలని భావించారు. సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన మరుక్షణం నుంచి పావులు కదపడం ప్రారంభించారు. వడివడిగా అడుగులు వేసి ఎస్సీ వర్గీకరణ అమలు చేశారు. అయితే ఎస్సీ వర్గీకరణతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఇబ్బందికరమేనని విశ్లేషకులు సైతం అభిప్రాయపడుతున్నారు.

# మళ్లీ నెల్లూరుకు అనిల్



**నెల్లూరు, ఏప్రిల్ 19, పెన్ పవర్:**
మాజీ మంత్రి అనిల్ కుమార్ మరోసారి నెల్లూరు రాజకీయాల్లో యాక్టివ్ అయ్యేందుకు సిద్ధమవుతున్నట్లు కనిపిస్తుంది. నెల్లూరు పట్టణ నియోజకవర్గం నుంచి రెండు సార్లు గెలిచిన అనిల్ కుమార్ ను 2024 ఎన్నికల్లో వైసీపీ అధినేత వైఎస్ జగన్ నరసరావుపేట ఎంపీగా పంపారు. అప్పట్లో ఎంపీతో పాటు స్థానిక నేతలతో అనిల్ కుమార్ యాదవ్ కు పొసగకపోవడంతో ఆయనను పార్లమెంటుకు పంపాలన్న ఉద్దేశ్యంతో నరసరావుపేట నుంచి వైసీపీ అభ్యర్థిగా జగన్ నిలబెట్టారు. అయితే గత ఎన్నికల్లో కేవలం మూడు పార్లమెంటు స్థానాల్లోనే గెలవడం, అనిల్ కుమార్ యాదవ్ కూడా ఓటమి పాలు కావడంతో కొన్నాళ్ల నుంచి ఆయన మౌనంగా ఉంటున్నారు. అయితే గత కొద్ది రోజుల నుంచి ఆయన తిరిగి నెల్లూరు రాజకీయాల్లో యాక్టివ్ అవుతున్నట్లు కనిపిస్తుంది. వరసగా కార్యకర్తలతో సమావేశం అవుతున్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ తో సమావేశమయిన తర్వాత ఆయనకు క్లారిటీ వచ్చినట్లుంది. అందుకే తిరిగి ఆయన నెల్లూరు జిల్లా పాలిటిక్స్ లోనే కొనసాగాలని నిర్ణయించుకున్నట్లు కనపడుతుంది. నెల్లూరు జిల్లాలోనే ఎక్కువగా తిరుగుతూ పార్టీ క్యాడర్ ను తిరిగి ఉత్తేజం చేసే ప్రయత్నం అనిల్ కుమార్ యాదవ్ చేస్తున్నారు. 2024 ఎన్నికల ముందు వరకూ నెల్లూరు జిల్లా వైసీపీకి కంచుకోటగా ఉండేది. కానీ 2024 ఎన్నికల్లో పూర్తిగా ఫ్యాన్ పార్టీ పట్టు కోల్పోయింది. గెలిచే స్థానాల్లో కూడా ఓటమి పాలయింది. ఈ నేపథ్యంలో అనిల్ కుమార్ యాదవ్ ను తిరిగి నెల్లూరు జిల్లాకు పంపాలని వైసీపీ అధినేత వైఎస్ జగన్ నిర్ణయించినట్లు తెలిసింది. ఈ మేరకు ఆయన మాటలను, ఆహార్యం చూస్తుంటే అర్థమవుతుంది. నెల్లూరు జిల్లా అనిల్ కుమార్ సొంత ప్రాంతం కావడంతో పాటు బీసీ సామాజికవర్గానికి చెందిన నేత కావడంతో అనిల్ ను తిరిగి జిల్లానుంచి పోటీ చేయించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిసింది. ఈ మేరకు జగన్ స్పష్టమైన హామీ ఇవ్వడంతో నెల్లూరు జిల్లాలో తిరిగి పట్టు నిలుపుకునేందుకు అనిల్ కుమార్ యాదవ్ ప్రయత్నిస్తున్నారు. వైసీపీ ప్రతిపక్షంలో ఉండగా, అధికారంలో ఉండగా ఫైర్ బ్రాండ్ గా ముద్ర పడిన అనిల్ సేవలను తిరిగి నెల్లూరు జిల్లాలోనే వినియోగించుకోవాలని డిసైడ్ అయినట్లు తెలిసింది.అయితే మరొక ప్రచారం కూడా విస్తృతంగా జరుగుతుంది. అనిల్ కుమార్ యాదవ్ వెంకటగిరి వైపు పడిందని పెద్దయెత్తున సోషల్ మీడియాలో క్యాంపెయిన్ జరుగుతుంది. అయితే వెంకటగిరిలో ఇప్పటికే ముఖ్యమైన నేత నేదురుమిల్లి రామ్ కుమార్ రెడ్డి ఉండటంతో ఆయనను తప్పించి అనిల్ కుమార్ యాదవ్ ను పంపుతారని అనుకోలేం. ఆయనకు తిరిగి నెల్లూరు టౌన్ నుంచి పోటీ చేయించే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు కనపడుతుంది. అనిల్ కూడా తనకు పట్టున్న నెల్లూరు పట్టణం నుంచి తిరిగి పోటీ చేయాలన్న పట్టుదలతో ఉన్నట్లు కనిపిస్తుంది. ప్రసుతం నెల్లూరు సిటీ,రురల్ కో ఆర్డినేటర్ గా అనిల్ కుమార్ యాదవ్ కొనసాగుతున్నారు. మొత్తం మీద వైసీపీ ఫైర్ బ్రాండ్ మళ్లీ యాక్టివ్ అవుతున్నట్లు కనిపిస్తుంది.

# అమాత్య... యోగం ఎప్పుడు

**విజయవాడ,, ఏప్రిల్ 19, పెన్ పవర్:**
జనసేన నేత నాగబాబుకు మంత్రి పదవి అందనంత దూరంలోనే ఉంది. ఆయనకు అస్సలు మంత్రి పదవి వస్తుందా? రాదా? అన్నది అనుమానం ఇప్పుడు అందరిలోనూ బయలుదేరింది. ఎమ్మెల్యే అయిన తర్వాత ఆయనకు మంత్రి పదవి వస్తుందని, పార్టీ కోసం కష్టపడిన నాగబాబుకు మంత్రి పదవి ఇవ్వడంలో ఎవరికీ అభ్యంతరం ఉండదని పవన్ కల్యాణ్ బహిరంగంగానే చెబుతున్నారు. పార్టీ కోసం కష్టపడిన వారెవరైనా సరే పదవులు వస్తాయని పవన్ అన్నారు. పవన్ కల్యాణ్ చెప్పిన దాని ప్రకారం ఉగాది నాటికే నాగబాబు మంత్రి పదవి లభిస్తుందని చెప్పారు. అయితే ఉగాది వెళ్లిపోయినా ఇప్పటి వరకూ నాగబాబు మంత్రి పదవిపై ఊసే లేదు. పవన్ కల్యాణ్ చిన్న కుమారుడికి సింగపూర్ లో ప్రమాదం జరగడం, తర్వాత ఆయన వెన్ను నొప్పితో బాధపడుతుండటంతో పాటు కొన్ని సమస్యలతో నాగబాబు మంత్రి పదవి మరికొన్నాళ్లు వాయిదా పడినట్లు తెలిసింది. దీంతో పాటు చంద్రబాబు నాయుడు కూడా ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. అక్కడి నుంచి పదిహేడో తేదీ నుంచి ఐదు రోజుల పాటు యూరప్ పర్యటనలో ఉంటారు. చంద్రబాబు తన 75వ పుట్టిన రోజు వేడుకలను జరుపుకునేందుకు వెళుతున్నారు. దీంతో పాటు వచ్చే నెల 2వ తేదీన ప్రధాని మోదీ పర్యటన అమరావతిలో ఉండనుంది. అంటే మే మొదటి వారం వరకూ నాగబాబు మంత్రి పదవి గురించి ఆలోచన చేసే అవకాశం ఉండకపోవచ్చు. నాగబాబును పిఠాపురం నియోజకవర్గానికి పంపిన పవన్ కల్యాణ్ అక్కడ పరిస్థితులను చక్కబెట్టాలని భావిస్తున్నారని తెలిసింది. మంత్రి పదవిలో ఉంటే పిఠాపురంలో మరింతగా రాజకీయ ఇబ్బందులు ఎదురవుతాయన్న ఆలోచన కూడా పవన్ చేస్తున్నట్లు తెలిసింది. ఎమ్మెల్సీగా ఉండి పిఠాపురంలో అన్నీ చక్కబెట్టేందుకు నాగబాబు సేవలను ఉపయోగించుకుంటే మంచిదని పవన్ కల్యాణ్ ఆలోచిస్తున్నట్లు పార్టీ వర్గాలు కూడాచెబుతున్నాయి. అందుకే పవన్ కల్యాణ్ కూడా మంత్రి పదవి విషయంలో చంద్రబాబు వద్ద పట్టుబట్టడం లేదని, నిజంగా మంత్రి పదవి ఇవ్వాలనుకుంటే వెంటనే చంద్రబాబుతో మాట్లాడి గవర్నర్ అపాయింట్ మెంట్ తీసుకుని ప్రమాణ స్వీకారం చేయించేవారంటున్నారు.. కుటుంబంలో ఇద్దం మంత్రివర్గంలో ఉంటే పార్టీని బలోపేతం చేయడం కుదరదని కూడా పవన్ కల్యాణ్ భావిస్తున్నారని అంటున్నారు. అందుకే నాగబాబుకు పిఠాపురం బాధ్యతలను అప్పగించి తాను జిల్లాల పర్యటనలు చేయించాలన్న ఉద్దేశ్యంతో పవన్ కల్యాణ్ ఉన్నట్లు చెబుతున్నారు. ఏమాత్రం పవన్ కల్యాణ్ కు ఆలోచన ఉన్నా వెంటనే మంత్రి పదవి విషయం చంద్రబాబు వద్ద ప్రస్తావించే వారంటున్నారు. దీంతో పాటు ఇప్పుడు మంత్రి వర్గ విస్తరణ జరిపితే చంద్రబాబుకు కూడా తలనొప్పిగా ఉంటుంది. స్థానిక సంస్థల ఎన్నికలు కూడా వస్తున్న నేపథ్యంలో నాగబాబుకు మంత్రి పదవి ఇప్పట్లో లేనట్లేనన్న ప్రచారం మాత్రం జనసేన లో బాగా వినపడుతుంది.

# రోజాకు జనసేన వార్నింగ్



**తిరుపతి, ఏప్రిల్ 19,పెన్ పవర్:** తిరుమల గోశాల వివాదం రచ్చ రచ్చ అవుతోంది. గోవుల మరణాలపై వైసీపీ వర్సెస్ టీడీపీ యుద్ధమే జరుగుతోంది. భూమనకు మద్దతుగా గురువారం రోజా ఎంట్రీ ఇచ్చారు. అయితే, టీటీడీనో, టీడీపీనో విమర్శించకుండా పవన్ కల్యాణ్‌పైనే ఎక్కువగా అటాక్ చేస్తూ మైండ్ గేమ్ ఆడారు ఆర్కే రోజా. సనాతన ధర్మాన్ని కాపాడుతానని చెబుతున్న పవన్ కల్యాణే.. టీటీడీ అరాచకాలు, గోవుల మృతిపై సమాధానం చెప్పాలని నిలదీశారు. తిరుమల వెంకన్నతో పెట్టుకుంటే ఎవరికీ పుట్టగతులు ఉండవని.. పవన్‌కు కూడా ఇటీవలే ఈ విషయం అనుభవంలోకి వచ్చిందంటూ.. పరోక్షంగా మార్క్ శంకర్ ఘటనను ప్రస్తావిస్తూ కాంట్రవర్సీ కామెంట్స్ చేశారు.తమ సేనానిని రోజా అన్నేసి మాటలు అంటుంటే జనసైనికులు ఊరుకుంటారా? ఆ పార్టీ సీనియర్ లీడర్ బొలిశెట్టి సత్యనారాయణ, జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్‌లు రంగంలోకి దిగారు. రోజాకు అర్థమయ్యే భాషలోనే ఘాటైన విమర్శలు చేశారు. గోశాల ఘటనపై భూమన కరుణాకర్‌రెడ్డి డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు.కరుణాకర్‌రెడ్డి హారతి డ్రామా ఆడారని.. ఇప్పుడు గోవుల డ్రామా ఆడుతున్నారని జనసేన నేత బొలిశెట్టి సత్యనారాయణ మండిపడ్డారు. భూమాన వలన తిరుమల ప్రతిష్ఠ దిగజారిందన్నారు. గోశాలకు వెళ్లనివ్వడం లేదని కరుణాకర్ రెడ్డి అనడం పచ్చి అబద్ధమన్నారు. ఇక, రోజాను మాటలతో చెడుగుడు ఆడుకున్నారు బొలిశెట్టి. ఆర్కే రోజా.. ఆడా, మగా, హిజ్రా కూడా కాని.. నాల్గవ జాతికి చెందిన వ్యక్తి అంటూ ఫైర్ అయ్యారు. రోజా గతంలో దర్శనం టికెట్లు బ్లాక్‌లో అమ్ముకొని కోట్లు గడించారని విమర్శించారు. ఇప్పుడా దందా ఆగిపోవడంతో.. తిరుమలపై అసత్య ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.జనసేన విశాఖ కార్పొరేటర్, ఫైర్ బ్రాండ్ లీడర్.. మూర్తియాదవ్ మరింత రెచ్చిపోయారు. టీటీడీ చైర్మన్‌గా కరుణాకర్‌రెడ్డి కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల కొండపై అన్యమత ప్రచారానికి ఒడిగట్టారని విమర్శించారు. ఇప్పుడు గోశాల వివాదం తీసుకువచ్చి తిరుమల పవిత్రతను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.రోజా.. చిత్తూరు చిత్రాంగి అని.. ఐరన్ లెగ్ లేడీ అంటూ మండిపడ్డారు మూర్తి యాదవ్. రోజా తన ఐరన్ లెగ్‌తో వైజాగ్ ఋషికొండ ప్యాలెస్‌కు గృహ ప్రవేశం చేశారని.. అది ఇప్పటికీ అలాగే ఉండిపోయిందని ఎద్దేవా చేశారు. నగరి ప్రజలు రోజా నడ్డి విరిచిన ఇంకా బుద్ధి రాలేదని అన్నారు. రోజా ఆ చిత్రాలలో నటించలేదని తిరుమలలో ప్రమాణం చేయగలరా? అని ప్రశ్నించారు మూర్తి యాదవ్.టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ వైజాగ్ వాడు అంటూ చులకన చేసి మాట్లాడారని రోజాను తప్పుబట్టారు. వారం రోజులలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్‌కు బహిరంగ క్షమాపన చెప్పాలని డిమాండ్ చేశారు. రోజా సారీ చెప్పకపోతే.. ఆమెను వైజాగ్‌లో అడుగుపెట్టనివ్వమని సవాల్ చేశారు మూర్తి యాదవ్.

## ఎమ్మెల్యే బెదిరింపులపై విచారణ షురూ..

**కడప, ఏప్రిల్ 19, పెన్ పవర్:** రాయలసీమ రాజకీయాలు అదో టైప్. అక్కడ నేతలే ఎవ్రీథింగ్. ప్రజాప్రతినిధుల కనుసన్నల్లోనే ఏదైనా జరగాలి. అక్కడ నో రూల్స్. నో చట్టం. ఓన్లీ డిక్టేటర్‌షిప్. కాదూ కూడదు అంటే రక్తచరిత్రనే. దశాబ్దాలుగా అదే తీరు. గతంలో ఫ్యాక్షనిస్టులు ఇలాంటి దందాలు చేసేవారు. ఆ తర్వాత ఫ్యాక్షన్ ఖద్దరు చొక్కా తొడగడంతో.. రాజకీయ నేతలే రాయలసీమను శాసించారు. ఇదంతా గతం. ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. చట్టం ఎవరికీ చుట్టం కాదంటోంది. కానీ, ఇప్పటికీ అక్కడక్కడా పాత వాసనలు కనిపిస్తూనే ఉన్నాయి. ఫ్యాక్షన్ మార్క్ ఘటనలు జరుగుతూనే ఉన్నాయి. తాజాగా, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఉదంతం కడప జిల్లాలో చర్చనీయాంశమైంది. ఏపీలోనూ రీసౌండ్ వస్తోంది. బీజేపీకి చెందిన జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డిపై తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. కడప జిల్లాలో అల్ట్రాటెక్ సిమెంట్స్‌ను ఎమ్మెల్యే బెదిరిస్తున్నట్టు చెబుతున్నారు. సంస్థలో ప్రతి పనికి సంబంధించిన అన్ని కాంట్రాక్టులను తనకు, తన వారికే ఇవ్వాలని ఎమ్మెల్యే పట్టుబడుతున్నారని అల్ట్రాటెక్ సిమెంట్స్ యాజమాన్యం ఆరోపిస్తోంది. ఇప్పటికే ఆదినారాయణరెడ్డికి కొన్ని కాంట్రాక్టులు ఇచ్చామని, అన్ని కాంట్రాక్టులు శాసనసభ్యుడుకే ఇవ్వడం సాధ్యం కాదని ఆ సంస్థ చెబుతోంది. ఆయన చెప్పినట్లు చేయకపోవడంతో తమ సిమెంట్ ఫ్యాక్టరీలకు రావాల్సిన ముడి పదార్థాల సరఫరాను ఆదినారాయణరెడ్డి అడ్డుకుంటున్నారని అల్ట్రాటెక్ కంపెనీ అంటోంది. సిమెంట్ పరిశ్రమలకు లారీలు వెళ్లకుండా వాహనాలు అడ్డుపెట్టి, తన మనుషులను కాపలా పెట్టారని చెబుతోంది.చిలమకూరు ప్లాంట్‌లో సిమెంట్ ఉత్పత్తి ఆగిపోయిందని, యర్రగుంట్ల ప్లాంట్‌లోనూ ఉత్పత్తి ఆగిపోయే పరిస్థితి రావడంతో.. జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని అల్ట్రాటెక్ వెల్లడించింది. ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడిన కలెక్టర్.. వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడు జగదీశ్వర్‌రెడ్డితో సహా పలువురిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. అల్ట్రాటెక్ సిమెంట్స్‌కు ముడి పదార్థాల రవాణా పునరుద్ధరించారు.తనపై వచ్చిన ఆరోపణలపై ఆదినారాయణరెడ్డి స్పందించారు. అల్ట్రాటెక్ సిమెంట్స్ యాజమాన్యం వైసీపీకి అనుకూలంగా వ్యవహరిస్తోందని %మీూ% అన్నారు. ఎన్నిసార్లు చెప్పినా తీరు మార్చుకోవడం లేదని చెప్పారు. స్థానికులకు ఉపాధి దొరుకుతుందనే ఉద్దేశంతోనే గతంలో ఫ్యాక్టరీ నిర్మాణానికి సహకరించామని గుర్తుచేశారు. అల్ట్రాటెక్ సిమెంట్స్ తీరుతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారని.. ఈ విషయాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి కూడా తీసుకెళ్లానని %మీూ% చెబుతున్నారు. విదేశీ పర్యటన నుంచి ముఖ్యమంత్రి తిరిగొచ్చాక స్వయంగా కలిసి పరిస్థితి వివరిస్తానన్నారు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి.

## తిరుమల గోశాలలో ఏం జరుగుతోంది...

**తిరుమల, ఏప్రిల్ 19, పెన్ పవర్:** తిరుపతి శ్రీ వెంకటేశ్వర గో సంరక్షణశాల చుట్టూ రాజకీయ వివాదం రోజురోజుకూ ఉద్రిక్తంగా మారుతోంది. వైసీపీ నాయకుడు, మాజీ టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి..గత 3నెలల్లో టీటీడీ గోశాలలో 100కు పైగా గోవులు చనిపోయాయని ఆరోపించడంతో ఈ వివాదం మొదలైంది. అయితే గోవుల మరణాలకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం, టీటీడీ నిర్లక్ష్యం కారణమని సంచలన వ్యాఖ్యలు చేశారు.గోశాల నిర్వహణలో లోపాలు, గోవులకు సరైన ఆహారం, వైద్య సంరక్షణ లేకపోవడం వల్లే ఈ మరణాలు సంభవించాయని భూమన ఆరోపించారు. అంతేకాక, గోశాల నిర్వహణ బాధ్యతలు అనుభవంలేని డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్‌కు అప్పగించారని విమర్శించారు. అయితే భూమున కరుణాకర్ రెడ్డి చేసిన ఆరోపణలపై స్పందించిన టీటీడీ వాటిని తోసిపుచ్చింది.గోశాలలో 100 గోవులు చనిపోయాయనే వాదనలను ఫేక్ న్యూస్ గా అభివర్ణించింది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న చనిపోయిన గోవుల ఫొటోలు టీటీడీ గోశాలకు సంబంధించినవి కావని స్పష్టం చేసింది. అసలు భూమన ఈ విషయం ఎందుకు బయటకు చెప్పారనే దానిపై బీఆర్ నాయుడు వివరిస్తూ సస్పెండ్ అయిన మాజీ గోశాల అధికారి హరినాథ్ రెడ్డి ఇచ్చిన తప్పుడు సమాచారాన్ని భూమున ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.ఈ వివాదం నేపథ్యంలో టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్. నాయుడు, బోర్డు సభ్యుడు జి. భాను ప్రకాష్ రెడ్డి గోశాలను సందర్శించి, గోవులకు సరైన ఆహారం, వైద్య సదుపాయాలు అందుతున్నాయని స్పష్టం చేశారు. గత మూడు నెలల్లో 40-43 గోవులు వృద్ధాప్యం, వ్యాధుల కారణంగా మరణించాయని..ఇది సహజమైనదని టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు.అయితే ఈవో చెప్పిన గోవుల సంఖ్యపై భూమన మరోసారి సందేహం వ్యక్తం చేస్తూ టీటీడీ అధికారులు, ఛైర్మన్, సీఎం చంద్రబాబు ఇచ్చిన సమాచారం వైరుధ్యంగా ఉందని విమర్శించారు. దీనిపై టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు మరోసారి స్ట్రాంక్ కౌంటర్ ఇచ్చారు. ఆనాటి ప్రభుత్వ వైఫల్యాలు బయటపడతాయనే భూమన కూటమి ప్రభుత్వంపై బురదచల్లే కార్యక్రమం చేస్తున్నాడని మండిపడ్డారు.అసలు హరినాథ్ రెడ్డి అన్నింటికి తెగించి భూమనకు సమాచారం ఇవ్వడం, దాన్ని వైసీపీ అధికారిక సోషల్ మీడియా హ్యాండిల్ చేయడంతో విస్తృతంగా ప్రచారం చేయడం వెనుక అనేక ఆసక్తికరమైన విషయాలు దాగున్నాయట. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటుకాగానే టీటీడీని సమూళంగా ప్రక్షాళన చేయాలని భావించి వెంటనే చర్యలు చేపట్టింది.అందులో భాగంగా శ్రీవారి గోశాలపై విజిలెన్స్ విచారణ జరిపించింది. దీంతో నివేదిక బయటకు వచ్చింది. టీటీడీలో జరిగిన అక్రమాలను వెలికి తీయడంతో పాటు భవిష్యత్ లో అలాంటి తప్పులు జరగకుండా చర్యలు తీసుకోవడంలో భాగంగా విజిలెన్స్ నివేదిక బయటకు రాబోతుందని తెలిసిన వెంటనే వైసీపీ నేతలు ముందుగా గోశాలపై ఆరోపణలు చేయడం ప్రారంభించారంట. 100 ఆవులు చనిపోయినట్లు ప్రచారానికి తెరతీశారు. వైసీపీ సోషల్ మీడియా మొత్తం ఇలాంటి పోస్టులతోనే నిండిపోయిందట.గత ప్రభుత్వంలో టీటీడీలో జరిగిన దారుణాలు ఎక్కడ బయట పడతాయో అన్న భయంతో ముందుగానే రోడ్డెక్కి నిందలు వేస్తున్న వైసీపీ నేతల ప్రయత్నాల్లో భాగంగానే టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి కూటమి సర్కార్ పై లేనిపోని నిందలు వేసే ప్రయత్నం చేస్తున్నాడని తెలుగు తమ్ముళ్లు ఆరోపిస్తున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలోనే ఆ నేరాలు ఘోరాలు జరిగాయని%ొ%అవన్నీ కూటమి సర్కార్ పై రుద్దే ప్రయత్నం భూమన చేస్తున్నాడని మండిపడుతున్నారంట.వైసీపీ హయాంలో చాలా చోట్ల గోవులు లేకుండానే దాణా కొనుగోలు అంటూ భారీ అవినీతి చేసినట్లు విజిలెన్స్ నివేదికలో బయటపడిందట. అంతేకాదు గోవులకు నాసిరకం దాణా, కాలం చెల్లిన మందులు ఇచ్చి నోరులేని మూగజీవాల ప్రాణాలను బలిగొన్నట్లు రిపోర్టులో ఉందట. ఇవన్నీ ఎక్కడ బయటపడి తమ మెడకు చుట్టుకుంటాయో అన్న అనుమానంతోనే భూమన ఫేక్ ఫోటోలతో టీటీడీ ప్రతిష్టే కాదు..కూటమి సర్కార్ పై బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారని అంతా టాక్ విన్పిస్తోంది. మరి గోశాల వివాదం ఇంతటితో ఆగిపోతుందా..మరిన్ని మలుపులు తిరుగుతుందా అనేది చూడాలి.

## ఏపీ ఎంపీల్లో విజయనగరమే టాప్

**విశాఖపట్టణం, ఏప్రిల్ 19, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ నుంచి 25 మంది ఎంపీలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అందులో తెలుగుదేశం పార్టీ నుంచి 16, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి నలుగురు, బిజెపి నుంచి ముగ్గురు, జనసేన నుంచి ఇద్దరు ఉన్నారు. అయితే వీరు పార్లమెంటుకు హాజరవుతున్న తీరు, సభలో వారు లేవనెత్తుతున్న ప్రశ్నలు, చర్చల్లో పాల్గొనడం పై ఓ రిపోర్టు విడుదలైంది. ఎంపీల పనితీరుపై పిఆర్ఎస్ ఇండియా సమాచారం సేకరించింది. 18వ లోక్సభ బడ్జెట్ సమావేశాలు ఇటీవల ముగిసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ రిపోర్టు నివేదికను బయటపెట్టింది పిఆర్ఎస్ ఇండియా. ఎంపీల హాజరు విషయానికి వస్తే.. విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, అమలాపురం ఎంపీ జిఎం హరీష్ 99% పార్లమెంట్ సమావేశాలకు హాజరయ్యారు. విశాఖ ఎంపీ శ్రీ భరత్ 97%, చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు 93% తో రెండు మూడు స్థానాల్లో ఉన్నారు. హాజరులో ముందున్నది వీరే పార్లమెంటుకు 90 శాతానికి పైగా హాజరైన వారిలో ఏడుగురు ఎంపీలు ఉన్నారు. వారిలో కలిసెట్టి అప్పలనాయుడు, జిఎం హరీష్, శ్రీ భరత్, దగ్గుమల్ల ప్రసాదరావు, బస్తీపాటి నాగరాజు, అంబికా లక్ష్మీనారాయణ ఉన్నారు. అయితే వీరంతా తొలిసారిగా ఎంపీలుగా ఎన్నికైన వారే. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపీ అవినాష్ రెడ్డి 54% హాజరుతో చివరి స్థానంలో ఉన్నారు.లోక్సభలో ప్రశ్నలు వేయడంలో సైతం విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మొదటి స్థానంలో ఉన్నారు. ఆయన ఏకంగా 89 ప్రశ్నలు వేసి రికార్డు సృష్టించారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి 84 ప్రశ్నలతో రెండవ స్థానంలో నిలిచారు. చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు, ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ 82 ప్రశ్నలు వేసి మూడో స్థానంలో నిలిచారు. కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ అత్యల్పంగా 22 ప్రశ్నలు అడిగారు.లోక్సభలో విషయానికి వస్తే తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు 22 చర్చల్లో పాల్గొని టాప్ గా నిలిచారు. వైయస్సార్సీపీకి చెందిన తిరుపతి ఎంపీ గురుమూర్తి 19 చర్చలతో రెండవ స్థానంలో నిలిచారు. జనసేన కు చెందిన మచిలీపట్నం ఎంపీ బాలసౌరి 18 చర్చలతో మూడో స్థానంలో ఉన్నారు. హిందూపురం ఎంపీ పార్థసారథి మాత్రం కేవలం ఒకే చర్చలో మాత్రమే పాల్గొన్నారు. అయితే ఏపీ నుంచి 25 మంది ఎంపీలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కానీ ఏపీ సమస్యలపై వారు ప్రశ్నించడం లేదన్న విమర్శ ఉంది. అయితే పార్లమెంటుకు ఎన్నికైన వారు మాత్రం హాజరు వేసుకోవడం, ప్రశ్నలు వేయడం, చర్చల్లో పాల్గొనడం లో ముందు వరుసలో నిలవడం విశేషం.

# టిమ్ డేవిడ్ అరుదైన రికార్డ్.. ఈ సీజన్‌లో ఎవరికీ సాధ్యం కాలేదు



**హైదరాబాద్ పెన్ పవర్:** రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫినిషర్ టిమ్ డేవిడ్ ప్రస్తుత ఐపీఎల్ సీజన్ లో అదరగొడుతున్నాడు. ఎవరు ఆడినా ఆడకపోయినా ఈ ఆసీస్ స్టార్ జట్టులో నిలకడగా ఆడుతూ తన పాత్రకు న్యాయం చేస్తున్నాడు. ఇప్పటివరకు ఆడిన మ్యాచ్ ల్లో 160 కి పైగా స్ట్రైక్ రేట్ తో బ్యాటింగ్ చేసి సూపర్ ఫామ్ లో ఉన్నాడు. శుక్రవారం (ఏప్రిల్ 18) చిన్న స్వామి వేదికగా పంజాబ్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్ లో ఒక్కడే హాఫ్ సెంచరీ చేసి ఆర్సీబీ పరువు కాపాడాడు. 26 బంతుల్లోనే 5 ఫోర్లు, 3 సిక్సర్లతో 50 పరుగులు చేసి మ్యాచ్ మొత్తంలో టాప్ స్కోరర్ గా నిలిచాడు. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ.. ఒక దశలో 42 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. 14 ఓవర్లకు కుదించిన ఈ మ్యాచ్ లో టిమ్ డేవిడ్ ఒక్కడే లోయర్ ఆర్డర్ తో కలిసి జట్టు స్కోర్ ను 95 పరుగులకు చేర్చాడు. ఈ మ్యాచ్ లో ఆర్సీబీ ఓడిపోయినా ఈ ఆసీస్ స్టార్ బ్యాటింగ్ అభిమానులని ఆకట్టుకుంది. మ్యాచ్ ముగిసిన తర్వాత ప్లేయర్ ఆఫ్ మ్యాచ్ అవార్డు డేవిడ్ కు దక్కడం విశేషం. ఓడిపోయినా జట్టులోని ఆటగాడు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు గెలుచుకోవడం ఈ సీజన్ లో ఇదే తొలిసారి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ తో పాటు మొత్తం మూడు అవార్డ్స్ డేవిడ్ గెలుచుకున్నాడు. సూపర్ స్ట్రైకర్ ఆఫ్ ది మ్యాచ్.. సూపర్ సిక్సస్ ఆఫ్ ది మ్యాచ్.. ఆన్ ది గో ఫోర్స్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు గెలుచుకున్నాడు. శుక్రవారం (ఏప్రిల్ 18) రాత్రి వర్షం అంతరాయం కలిగించిన ఈ మ్యాచ్‌లో ఆల్‌రౌండ్ పెర్ఫామెన్స్‌తో ఆకట్టుకున్న పంజాబ్ కింగ్స్ 5 వికెట్ల తేడాతో ఆర్సీబీని ఓడించి ఐదో విజయం ఖాతాలో వేసుకుంది. వర్షం కారణంగా 14 ఓవర్లకు కుదించిన పోరులో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆర్సీబీ 95/9 స్కోరు చేసింది. అనంతరం పంజాబ్ 12.1 ఓవర్లలోనే 98/5 స్కోరు చేసి గెలిచింది.

# సంజు శాంసన్, ద్రవిడ్ మధ్య విభేదాలు.. క్లారిటీ ఇచ్చిన హెడ్ కోచ్



**హైదరాబాద్ పెన్ పవర్:** రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజు సామ్సన్, ద్రవిడ్ మధ్య విభేదాలు ఉన్నాయనే వార్తలు సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతున్నాయి. ఢిల్లీ క్యాపిటల్స్ తో మ్యాచ్ సందర్భంగా సంజు శాంసన్ ను సంప్రదించకుండానే సూపర్ ఓవర్ లో ఎవరిని దించాలో నిర్ణయించినట్టు టాక్. జట్టులో శాంసన్ కంటే ద్రవిడ్ ఎక్కువగా జోక్యం చేసుకుంటున్నాడని కొంతమంది ఆరోపించారు. అయితే ఈ పుకార్లను ఆ జట్టు ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్ తీవ్రంగా ఖండించారు. శనివారం (ఏప్రిల్ 19) లక్నో సూపర్ జయింట్స్ తో జరగబోయే మ్యాచ్ కు ముందు జరిగిన విలేకరుల సమావేశంలో ద్రవిడ్ మాట్లాడారు. శాంసన్, ఫ్రాంచైజీకి మధ్య వస్తున్న వార్తలు "నిరాధారమైనవి" అని తెలిపారు. ప్లేఆఫ్ స్థానం కోసం జట్టు ఐక్యంగా ఉందని ఆయన తెలిపారు. సంజు సామ్సన్ జట్టు సమావేశంలో పాల్గొనడం లేదని, అక్కడ ద్రవిడ్ సహాయక సిబ్బందితో కొంతమంది ఆటగాళ్లతో చర్చలు జరుపుతున్నట్లు చూపించే వీడియో వైరల్ అవుతున్న తరుణంలో ఈ ఊహాగానాలు ప్రారంభమయ్యాయి. "ఈ నివేదికలు ఎక్కడి నుండి వస్తున్నాయో నాకు తెలియదు. సంజు మరియు నేను ఒకే మాట మీద ఉన్నాము" అని ద్రవిడ్ అన్నాడు. రాజస్థాన్ రాయల్స్ ఐపీఎల్ లో మరో కీలక మ్యాచ్ కు సిద్ధమవుతుంది. శనివారం (ఏప్రిల్ 19) లక్నో సూపర్ జయింట్స్ తో అమీ తుమీ తేల్చుకోనుంది. ఇప్పటివరకు ఆడిన ఏడు మ్యాచ్ ల్లో రాజస్థాన్ కేవలం రెండు మాత్రమే గెలిచింది. నేడు జరగనున్న మ్యాచ్ లో ఓడిపోతే ప్లే ఆఫ్ ఆశలు సంక్లిష్టం అవుతాయి. ఈ మ్యాచ్ లో రాజస్థాన్ కెప్టెన్ సంజు శాంసన్ ఆడతాడా లేదా అనే విషయంలో క్లారిటీ లేదు. ఢిల్లీ క్యాపిటల్స్ తో జరిగిన మ్యాచ్ లో బ్యాటింగ్ చేస్తూ గాయం కారణంగా మధ్యలోనే రిటైర్డ్ హర్ట్ గా వెనుదిరిగాడు.

# బాదేసిన బట్లర్.. గుజరాత్ టైటాన్స్‌కు ఐదో విజయం



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025లో గుజరాత్ టైటాన్స్ ఐదో విజయం అందుకుంది. సొంతగడ్డపై ఢిల్లీ క్యాపిటల్స్ (%ఐవశ్రీస్త్రఱ ఋఱజూఱ్ఱశ్రీం%)తో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ 7 వికెట్ల తేడాతో గెలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన డీసీ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 203 పరుగులు చేసింది. ఈ భారీ లక్ష్యాన్ని గుజరాత్ 19.2 ఓవర్లలో ఛేదించింది. వన్‌డౌన్ బ్యాటర్ జోస్ బట్లర్ (97లిబీ 54 బంతుల్లో 48 బంతుల్లో 11 ఫోర్లు, 4 సిక్స్‌లు) త్రుటిలో సెంచరీ మిస్ చేసుకున్నాడు. ఓపెనర్ సాయి సుదర్శన్ (36బీ 21 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) దూకుడుగా ఆడాడు. షెర్ఫాన్ రూథర్‌ఫోర్డ్ (43బీ 33 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్స్‌లు) రాణించాడు. చివరి ఓవర్‌లో గుజరాత్ విజయానికి 10 పరుగులు అవసరం కాగా.. రాహుల్ తెవాతియా (11లిబీ 3 బంతుల్లో) వరుసగా సిక్స్, ఫోర్ కొట్టి మ్యాచ్‌ను ముగించాడు. ఏడు మ్యాచ్‌ల్లో ఢిల్లీకిది ఇది రెండో ఓటమి. ఐపీఎల్‌లో గుజరాత్‌కు ఇదే అత్యధిక విజయవంతమైన లక్ష్యఛేదన. టాస్ ఓడి బ్యాటింగ్‌కు ఢిల్లీ.. బ్యాటర్లలందరూ సమష్టిగా రాణించడంతో భారీ స్కోరు చేసింది. ఓపెనర్లు అభిషేక్ పొరెల్ (18బీ 9 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), కరుణ్ నాయర్ (31బీ 18 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) క్రీజులో ఉన్నంతసేపు మెరుపులు మెరిపించారు. తర్వాత వచ్చిన కేఎల్ రాహుల్ (28బీ 14 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్) దూకుడుగా ఆడాడు. అక్షర్ పటేల్ (38బీ 32 బంతుల్లో 1 ఫోర్, 2 సిక్స్‌లు), ట్రిస్టన్ స్టబ్స్ (31బీ 21 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) రాణించారు. చివర్లో అశుతోష్ శర్మ (37బీ 19 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లు) విరుచుకుపడ్డాడు. గుజరాత్ బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణ (4/41) అర్షద్ ఖాన్, సిరాజ్, ఇషాంత్ శర్మ, సాయి కిశోర్ ఒక్కో వికెట్ పడగొట్టారు

# ఈ మూవీలో ఎన్టీఆర్ ఫైట్స్ ఆ లెవల్లో?





శ్రీవల్లి లుక్‌లో మెరుస్తోంది

మాస్‌ని పదే పదే థియేటర్లకు రప్పించేందుకు ఐటమ్ పాట ఎంత ముఖ్యమో, యాక్షన్ సీన్స్, ఎమోషన్స్ కూడా అంతే ముఖ్యం. ముఖ్యంగా యాక్షన్ పార్ట్ అత్యంత కీలకం. కానీ రొటీన్ ఫైట్స్ తో అన్నిసార్లు మెప్పించడం కుదరదు. ప్రతిసారీ ఏదో ఒక కొత్తదనాన్ని చూపించాలి. అలా చూపించడంలో సక్సెసయ్యారు గనుకే ధూమ్, క్రిష్ ఫ్రాంచైజీలు అంత పెద్ద సక్సెసయ్యాయి. యాక్షన్ అడ్వెంచర్లకు ఎప్పుడూ ఆదరణ దక్కుతుందనడానికి ఇటీవలి బ్లాక్ బస్టర్లు పఠాన్, జవాన్ కూడా ఉదాహరణ.ఇప్పుడు 'వార్ 2'లో హృతిక్ వర్సెస్ ఎన్టీఆర్ పోరాట సన్నివేశాలు ఎలా ఉండబోతున్నాయో! చూడాలని ఉవ్విళ్లూరుతున్నారు. ఈ మూవీపై దక్షిణాదిన ఆరాలు మొదలయ్యాయి. ఈ సినిమా ఈ ఏడాది దక్షిణాదిన మోస్ట్ అవైటెడ్ చిత్రాల్లో ఒకటిగా పాపులరవ్వడాని కి ఫ్రాంచైజీలోకి ఎన్టీఆర్ ప్రవేశం ఒక కారణం. అందుకే తారక్ ని తెరపై ఎలా చూపించబో తున్నారో చూడాలని అభిమానులు చాలా ఆసక్తిగా వేచి చూస్తున్నారు.తాజా సమాచారం మేరకు ఎన్టీఆర్ యాక్షన్ సీన్స్ నెవ్వర్ బిఫోర్ గా ఉంటాయని, నెక్స్ట్ లెవల్ టేకింగ్ తో రక్తి కట్టిస్తాయని చెబుతున్నారు. బాలీవుడ్ స్టైల్ యాక్షన్ మేకింగ్ కి తారక్ పర్ఫెక్ట్ ఫిట్ అయ్యాడట. మునుపెన్నడూ చూడనంత కొత్తగా తారక్ ని చూస్తారు! అని చెబుతున్నారు. ఎన్టీఆర్ గత సినిమాల్లో యాక్షన్ వేరు.. ఈ సినిమాలో యాక్షన్ వేరు! అని లీక్ అందింది. తారక్ తన కెరీర్ లో అత్యంత స్టైలిష్ గా కనిపించబోతున్న మూవీ కూడా ఇదేనని చెబుతున్నారు.



మన్నారా చోప్రా యొక్క అద్భుతమైన లుక్‌లో మెరుస్తోంది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com